ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

సంపుటి : 14 సంచిక 145 * సికిందరాబాద్ 2—3—1974 శనివారం * 4 పేజీలు : 14 పైసలు

పెళ్ళి చీరలు
బనారస్, కంచి ధర్మవరం, గద్వాల, వెంగుర్లా చీరల స్టాకు భారీఎత్తున ఇప్పుడే వచ్చింది
ఆధునికమైన సూటింగులు, షర్టింగులు కూడా వున్నాయి.
ఛోటాయ్ ట్రేడింగ్ కం.,
మ్యూజియం పోస్టాఫీసు ఎదుట, పత్తర్‌గట్టి, హైదరాబాద్. ఫోన్: 41482

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
గ్రిల్స్ అండ్ విండోస్ తయారు చేయువారు.
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
నెం: L. మ్యూలోయిగూడ, సికిందరాబాద్
ఫోన్: 74878

ఉత్తరప్రదేశ్‌లో స్వయంగా మంత్రివర్గం ఏర్పాటుకు కాంగ్రెస్ సన్నాహాలు

ఒరిస్సాలోమాత్రం సి. పి. ఐతో చర్చించిన మీదట నిర్ణయం

యు. పి. లో పార్టీల బలాబలాలు

మొత్తం స్థానాలు	425
ప్రకటించిన ఫలితాలు	422
కాంగ్రెసు	213
బి. కె. డి	106
జనసంఘం	61
ప్రతిపక్ష కాంగ్రెస్	10
సోషలిస్టుపార్టీ	5
సి. పి. ఐ	16
సి. పి. ఐ (ఎం)	2
ఇండిపెండెంట్లు, ఇతరులు	8

ఒక స్థానానికి ఎన్నిక వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 1 (పి టి ఐ)

ఉత్తరప్రదేశ్ విధానసభలో 425 స్థానాలలోనూ 213 స్థానాలు లభించడంతో పూర్తి మెజారిటీ సాధించుకున్న కాంగ్రెస్‌పార్టీ ఇక మంత్రివర్గం ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించింది.

శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నాయకత్వాన "మెజారిటీ కాంగ్రెస్ సభ్యుల తీర్పు" ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గం ఏర్పాటు కానున్నట్టు తెలుస్తున్నది.

విధానసభ ఎన్నికలలో కాంగ్రెస్‌తో పొత్తుకలసిన కమ్యూనిస్టుపార్టీ మాత్రం మంత్రివర్గంలో చేరకుండానే ప్రభుత్వాన్ని బలపరుచుచేట్టుగా ఏర్పాటు చేసుకుంటారు

కాంగ్రెస్ మితవాద కమ్యూనిస్ట్ పార్టీ సంఘటనకు పూర్తి మెజారిటీ లభించిన ఒరిస్సాలో కూడా మంత్రివర్గం ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమైనాయి అయితే మితవాద కమ్యూనిస్టుపార్టీతోపాటు మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలా లేక ఉత్తరప్రదేశ్‌లో వలె కాంగ్రెస్ మంత్రివర్గానికి ఆ పార్టీ మద్దతు పొందాలా అనేవిషయాన్ని నిర్ణయించుకొనేబాధ్యతను ఒరిస్సాలోని ఆ రెండుపార్టీల నాయకులకే వదలివేసారు.

ఒరిస్సాలో పార్టీ నాయకుని ఎన్నిక జరిపించే నిమిత్తం పి టి ఐ మంత్రి డి. కె. బారువా, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్‌లను సంప్రతిస్తున్నట్టు కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాళ్‌శర్మ నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఒరిస్సా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి శ్రీమతి నందినీ శతపథి ఎన్నిక కావచ్చని భావిస్తున్నారు.

మంత్రివర్గం ఏర్పాటుపై అంతర్గతోటి సంప్రదించి నిర్ణయాలు గైకొనే పూర్తి అధికారం శ్రీయుతులు బారువా, యాదవ్‌లకు లభింపజేసినట్టు శంకర్ దయాళ్‌శర్మ చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలను సమీక్షించడానికి, రాబోయేరోజుల్లో జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడానికిగాను ఈ నెల 6వ తేదీన కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఇక్కడ సమావేశమవుతున్నది.

1962 తరువాత ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ లభించడం ఇదే ప్రథమం.

శ్రీబహుగుణ నాయకత్వానకల పటిష్ట మంత్రివర్గం నేడు రాజీనామా సమర్పించింది. అయితే మంత్రివర్గం ఏర్పడే వరకూ అధికారంలో కొనసాగవలసినదిగా శ్రీ బహుగుణను గవర్నర్ అక్బర్ అలీ ఖాన్ కోరారు.

మొత్తం 425 స్థానాలలోనూ 422 స్థానాల ఫలితాలు వెలువడైనాయి. ఒక స్థానంలో పోలింగ్ వాయిదా పడింది. రాయ్ బరేల్లీ, అమ్రోహా స్థానాల ఫలితాలు వెలడి కావలసి ఉన్నది.

నాయకుని ఎన్నికకై ఈనెల 6వతేదీన ఉత్తరప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరుగు. పార్టీ అధిష్ఠానవర్గం తోటి, ప్రధానితోటి సంప్రదించే నిమిత్తం శ్రీ బహుగుణ రేపు ఢిల్లీ వస్తున్నారు

మార్చి 10వ తేదీన నూతన విధానసభ సమావేశాలు ప్రారంభం కావచ్చు.

సోమవారం నాటికల్లా ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం ఏర్పడగలదని. కాంగ్రెస్ మంత్రివర్గాన్ని మితవాద కమ్యూనిస్టుపార్టి బలపరచగలదని శ్రీమతి నందినీ శతపథి చెప్పారు.

బిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలు

లండన్, మార్చి 1 (యు పి ఐ)

బ్రిటిషు పార్లమెంటులోని మొత్తం 635 స్థానాలలో ఇప్పటికి వెలువడిన ఫలితాలు ప్రకటించిన 620 స్థానాలకు 298 స్థానాలు సంపాదించిన లేబర్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేయడానికి సంసిద్ధత ప్రకటించింది.

కన్సర్వేటివ్ పార్టీకి 285 స్థానాలు వచ్చాయి. లిబరల్స్‌కు 10 ఇతరులకు 12 స్థానాలు వచ్చాయి.

బడ్జెట్ ప్రతిపాదనలవల్ల ధరలు పెరగవని ఆర్థిక మంత్రిత్వశాఖ వాదం

న్యూఢిల్లీ, మార్చి 1 (పి టి ఐ)

1974-75 సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌లో, ప్రతిపాదించిన కొత్త ఎక్సైజ్ సుంకాల ప్రత్యక్ష ప్రభావం వినియోగ దారుల ధరల సూచీపై పొయింట్ ఐదుశాతంకన్నా ఎక్కువ ఉండబోదని ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు. లోకధరల సూచీకి సంబంధించినంత వరకు చూస్తే, ప్రభావం ఏమీ ఉండబోదని ఆయన చెప్పారు.

గతంలో ఇలాంటి అంచనాలన్నీ తప్పిపోయాయి కదా అని ప్రశ్నించగా ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వశాఖ అదుపులో లేని కారణాలవల ధరలు పెరిగాయని ఆయన అన్నారు అయితే నిన్న ప్రతిపాదించిన కొత్త ఎక్సైజ్ సుంకాలవల ధరలు పెరగబోవని ఆయన ఉద్ఘాటించారు.

వచ్చే సంవత్సరపు బడ్జెట్‌లో ప్రతిపాదించిన 125 కోట్ల రూపాయల లోటువల ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణపు ఒత్తిడులు ఉండబోవనికూడా ఆయన చెప్పారు

అదనపు ఎక్సైజ్ సుంకాలపై వీటిలు సగరెట్లు అరు పొయింట్ ఏడుశాతం పంచదార పొగాకు 12 శాతం తినే పొగాకు 3 పొయింట్ 7 శాతం, వర్టింగ్‌పై ఒకటి పొయింట్ రెండు శాతం ఇతర వస్తువులపై ఒకటిపొయింట్ ఏడుశాతం లోపతింపై మూడు శాతం టూత్ పేస్టులపై ఆరు పొయింట్ 9 శాతం పెయింట్ ఆయిల్‌పై 5 పొయింట్ 5 శాతం మించి ప్రభావం ఉండబోదని ఆర్థికశాఖ ప్రతినిధి చెప్పారు.

అదాయం పన్ను చెల్లింపు వలసిన పరిమితిని 5 ఎలక్షలకు అరు వేల రూపాయలకు పెంచడంవల్ల నాలుగులక్షల మందికి లాభం చేకూరు గలదని, అదాయం పన్ను రేట్లు తగ్గించడంవల్ల పన్నుల ఎగవేత తగ్గగలదని ఆర్థికశాఖ ప్రతినిధి అన్నారు.

రక్షణ వ్యయం

1974-75 సంవత్సరంలో రక్షణ వ్యయం 162 కోట్లు పెంచారు దానిలో అత్యధిక భాగం మారిన వేతన సంఘం సిఫార్సులవల రక్షణ సిబ్బందికి హెచ్చు వేతనాలు చెలించ దానికే ఖర్చవుతుంది.

మొత్తం రక్షణ వ్యయంక్రింద 1915 కోటు కేటాయించారు దీనిలో 234 కోట్ల రూపాయల పెట్టుబడివ్యయం క్రింద కేటాయించారు. అదనంగా కేటాయించిన 162 కోట్లలో 134 కోట్ల 84 లక్షలు హెచ్చు వేతనాల పద్దుక్రింద పోతుంది.

ప్రభుత్వ రుణాలు

1973-74 సంవత్సరాంతానికి ప్రభుత్వ రుణాలు 17058 కోట్లు కాగా 1974-75 సంవత్సరాంతంనాటికి ఇది 18412 కోట్లకు పెరుగగలదని అంచనా వేసారు.

దేశంలో సేకరించిన రుణాలు 11325 పాయింట్ 32 కోటు కాగా విదేశీ రుణాలు 5829 పాయింట్ 91కోటు పొదుపుమొత్తాల పథకం, హెచ్ డబ్ల్యూ ఫండ్ ఆదాయింపన్ను ఆ న్యూటి డిపాజిట్ పథకం క్రింద ప్రభుత్వం తెలిసివలసిన రొమ్మును కూడా లక్కలోకి తీసుకుంటే ప్రభుత్వ రుణభారం 24850 కోటు ఉండగలదని బడ్జెట్ లో పేర్కొన్నారు.

390 కోట్ల మేరకు అదనపు వనరుల సేకరణ

1974-75 సంవత్సరంలో సాధారణ బడ్జెట్, రైల్వేబడ్జెట్‌లలో అదనపు వనరుల సేకరణ 390 కోట్లదాకా ఉంటుంది. తంతి తపాలా రేట్లు హెచ్చింపువల్ల వచ్చే అదనపు ఆదాయాన్నికూడా ఇందులో చేర్చారు.

ముఖ్యంగా బడ్జెట్ ప్రణాళికాకాలంలో 2000 కోట్లమేర అదనపు వనరులు సేకరించడం అవసరం కాగలదని అంచనా.

[illegible] సంవత్సరంలో [illegible] వందకోట్లు కేటాయించారు.

కిరోసిన్ పెట్రోల్ ధరల హెచ్చింపు

న్యూఢిల్లీ మార్చి 1 (పి టి ఐ)

లీటరుమీద పెట్రోల్‌ధర లీటరుకు 84 పైసలు, కిరోసిన్‌ధర లీటరుకు 16 పైసలు పెరుగుతుంది.

పెంచబడబోతే గ్యాస్‌ధర (15 కిలోల సిలిండర్‌కు రూపాయి రెండుపైసలు పెరుగుతుంది

పెట్రోలియం ఉత్పత్తులన్నింటిధరలు పెంచినట్లు ప్రభుత్వం నేటి అర్ధరాత్రి ప్రకటించినది

గత నాలుగునెలల కాలంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగడం ఇదే రెండవసారి. లోగడ అంటే గతనవంబర్ 8న పెట్రోలియం, కిరోసినుతోసహా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారు.

ఎగుమతి అవుతున్న ముడిచమురు ధర బ్యారెల్‌కు 3 పాయింటు 68 డాలర్ల మేర పెరిగినందువల్ల పెట్రోలియం ఉత్పత్తుల ధర పెంచినట్టు తెలుస్తున్నది.

'ఏప్రిల్ 10 తర్వాత ఏనాడైనా సమ్మె'

రైల్వే సిబ్బంది జాతీయ సదస్సు హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 1 (పి టి ఐ)

తమ వ్యయాన్నిబట్టి తరువుతత్వాన్ని సంజూరుచేసే పద్ధతి పవేశపెట్టాలని, నెలజీతం రేటు చొప్పున 1971-72వ 1972-73వ సంవత్సరాలకు బోనస్ సంజూరు చేయాలని రైల్వే శాఖ దుకాణాల ద్వారా జీతాలసర వస్తువులన్నిటినీ తగ్గింపు ధరలపై లభింపజేయాలని, రైల్వే సిబ్బంది పని కాలాన్ని 8 గంటలకు పరిమితం చేయాలనే తమ కోర్కెలను ఏ ప్రిల్ 10వ తేదీలోగా పరిష్కరించకపోతే ఆ తరువాత ఏనాడైనా దేశంలోని 20 లక్షల మంది రైల్వే ఉద్యోగులు నిరవధిక సమ్మె ప్రారంభిస్తారు.

ప్రభుత్వానికి ఆ పద్ధతిలో అల్టిమేటమ్ ఇస్తూ రైల్వే సిబ్బంది జాతీయ సదస్సు తీర్మానం ఆమోదించింది. నిన్నటితో ఇక్కడ పూర్తి అయిన ఆ సదస్సు తీర్మాన పాఠాన్ని శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు ప్రకటించారు.

కాంగ్రెస్ పార్టీ నుండి చిమన్‌భాయ్ పటేల్ బహిష్కరణ

న్యూఢిల్లీ మార్చి 1 (పి.టి.ఐ)

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకుగాను గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్‌ను పార్టీ నుండి బహిష్కరించారు.

శ్రీ చిమన్‌భాయ్ కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతి లేకుండా శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన పిదప ఆయనను బహిష్కరించారు.

రాజీనామా సమర్పణ

అహ్మదాబాద్: పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయమన్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సలహాను పాటించడానికి నా తమే పరిమితం కాకుండా శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేడు తన విధానసభ సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చి, తద్వారా పార్టీ నాయకత్వం నుండి నిష్క్రమించారు.

విధానసభ సభ్యత్వానికి రాజీనామా లేఖను స్పీకరు శ్రీ తక్కు అంగీకరించి, తనంతట తానుగానే రాజీనామా ఇచ్చానని, "అసెంబ్లీని రద్దు పరచడానికి అవకాశం" కల్పించాలనీ శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ అహ్మదాబాద్‌లో పత్రికా విలేకరులకు చెప్పారు.

గుజరాత్ ప్రజలలో కొందరి తీవ్రభావాల దృష్ట్యా రాష్ట్రంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనేటట్టు తోడ్పడడం కోసం తాను ఈ నిర్ణయం గైకొన్నట్టు ఆయన వివరించారు.

గత జూలై నెలలో శ్రీ చిమన్‌భాయ్ పటేల్ గుజరాత్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా ఎన్నికైనారు. జనవరి 9వ తేదీన ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

తాను అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయడం పార్టీ అధిష్ఠానవర్గాన్ని ధిక్కరించడం కాదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నట్టు తాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శర్మకు, కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలేకు తెలియజేసినట్టు ఆయన ప్రకటించారు

అధిష్ఠాన వర్గం తనపై క్రమశిక్షణ చర్య తీసుకోవలసినంత తప్పేమీ తాను చేయలేదని ఆయన అన్నారు

శ్రీ చిమన్‌భాయ్ రాజీనామా సమర్పించిన వెంటనే ఆయన అనుయాయులైన దరుమంది విధానసభ సభ్యులు రాజీనామాలు సమర్పించడానికి విధానసభ కార్యాలయానికి వెళ్ళారు.

కాంగ్రెస్ శాసన సభ్యులలో అధిక సంఖ్యాకులు విధానసభ రద్దును కోరుతున్నదీ తెలిసే తనకు తెలియదని, అదే తాను రాజీనామా చేయడంవల్ల అసెంబ్లీ రద్దు త్వరగా జరుగుతుందను కొంటున్నామని ఆయన అన్నారు. ఇంతవరకు 60 మందికిపైగా శాసన సభ్యులు రాజీనామా ఇవ్వడంగానీ, ఇవ్వనున్నట్టు ప్రకటించడంగానీ జరిగింది.

గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులవద్ద జూనియర్ డాక్టర్ల పికెటింగ్

హైదరాబాద్ మార్చి 1

ఉస్మానియా, గాంధీ జనరల్ ఆసుపత్రులవద్ద పికెటింగ్ చేయడం ద్వారా జంటనగరాలలోని జూనియర్ డాక్టర్లు పదిరోజులుగా చేసున్న సమ్మెను నేడు తీవ్రతరం చేసారు ఈ ఆసుపత్రుల వద్ద సివిల్ సర్జను అసిస్టెంట్ సివిల్‌సర్జను లోపలికి వెళ్ళకుండా జూనియర్ డాక్టర్లు పికెటింగ్ చేసారు

ఆసుపత్రులలో పని ఆగిపోయినదని, అయితే అత్యవసర కేసులకు, పాలరక్షణ కృషికి అంతరాయం కలుగనివ్వలేదని జూనియర్ డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇంద్రమోహన్ చెప్పారు.

కర్పూరీ ఠాకూర్ అరెస్టు

పాట్నా, మార్చి 1 [పి టి ఐ]

సంయుక్త బోపలిసుపారీ నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్‌ను మధుబనిలో నిన్న అరెస్టుచేసి, దర్భాంగ జిల్లకు పంపారని ఇక్కడకు అధికారికంగా వార్త అందినది.

పథులనిలో కలెక్టర్ కార్యాలయంవద్ద జరుపదలచిన ప్రదర్శనలకు తాను నాయకత్వం వహిస్తానని శ్రీ ఠాకూర్ అంతకు ముందు ప్రకటించారు.

ఎరువుల సక్రమ సంపిణీకి త్వరలో కఠినదిట్టమైన ఏర్పాట్లు

జిల్లాకలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మార్చి 1

ఎరువుల న్యాయంగా సక్రమంగా పంపిణీ చేయడానికి కొన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ ఏర్పాట్ల వివరాలు త్వరలో ప్రకటిస్తామని ముఖ్యమంత్రి జె వెంగళరావు జిల్లాకలెక్టర్ల సమావేశంలో చెప్పారు.

ఎరువుల వాడకం చాలా పెరిగిపోయిందనీ కేంద్రంనుండి ఇంకా ఎక్కువగా ఎరువుల పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిందంతా చేస్తున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఉన్న ఎరువులు రైతులకు న్యాయంగా అందేట్లు చూడాలని జిల్లాకలెక్టర్లను ఆయన ఉద్బోధించారు.

ఎరువుల బ్లాక్‌మార్కెట్‌ను నిరోధించడానికి గట్టిచర్యలు గైకొనాలనీ బ్లాక్ సాగకుండా కనిపెట్ట ఉండాలని కలెక్టరను ఆయన కోరారు. సమాజంలోని పేదవర్గాలకు నిత్యావసర వస్తువులు సరియైనధరకు లభించేలా చూడాలని నిత్యావసర వస్తువులను బ్లాక్‌మార్కెటు రేసేవారిని అహార పదార్థాలను తక్కువ చేసేవారిని కఠినంగా శిక్షించాలని ఆయన కలెక్టరను కోరారు.

శాసనాలు, నియమనిబంధనలు, పాలనాయంత్రాంగం ఇవన్నీ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలనీ పనులు జరగడానికి ఇవి అడ్డు రాకూడదనీ అలాంటి నియమాలేవైనాఉంటే వాటినితొలగించి పద్ధతులను సులభతరం చేయాలని మొత్తం పరిపాలనా యంత్రాంగంలోనే మార్పులు రావాలనీ ఆయన అన్నారు.

ప్రజలకు మేలుచేయడమే పాలనాయంత్రాంగం లక్ష్యమై ఉండాలని ఇంతమంది సిబ్బంది, అధికారులు ఉండి ప్రజలకు న్యాయంచేయలేకపోతే అంతా వ్యర్థమేననీ, బీదవాళ్ళకు లాభం చేసుందన్న నమ్మకం లేకపోతే ఉద్యమాలు వస్తాయనీ పోలీసులు కాపాడలేనీ ముఖ్యమంత్రి అన్నారు.

అధికారులు మంత్రులవెంట తిరుగుతూ తను పనిచెడగొట్టుకోరాదని అవసరమైనప్పుడు మంత్రి పిలిపించినప్పుడు వెళ్లి పనిపూర్తి చేసుకొనివారాలనీ ప్రజల అవసరాలను ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ప్రయత్నించాలనీ గ్రామాలకు వెళ్లి స్వయంగా పరిస్థితులను చూడాలనీ ఆయన హితవు చెప్పారు

గ్రామాధికారులు మునసత్వం మానాలనీ తప్పుడులెక్కలు ప్రాసుస్నాసీకొన్నిచోట్ల వసూలుచేసిన శిస్తుసొమ్ముకూడా తహసీలు ఆఫీసులో జమకట్టలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

హరిజనులు, బలహీనవర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

వివిధ జిల్లాలలో పరిపాలనలో జరుగుతున్న లోపాలను ఆయన కొన్ని ఉదహరించారు. వరంగల్ జిల్లాలో కరువు సహాయక నిధులను మళ్ళించి హరిజనులదూములలో సామూహికంగా బావులుతవ్విస్తున్నారనును ఆయన ప్రశంసించారు.

కొత్త సుంకాలు గురువారం అర్ధరాత్రి నుండి అమలు

న్యూఢిల్లీ, మార్చి 1

ఆర్థిక మంత్రిత్వ శాఖ నిన్న రాత్రి జారీ చేసిన ఒక ప్రకటన ప్రకారం 1974-75 సంవత్సరపు కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొత్త ఎక్సైజ్ సుంకాలు, దిగుమతి సుంకాలు గురువారం అర్ధరాత్రి నుండి అమలులోకి వచ్చాయి.

గుజరాత్ కాల్పుల్లో ముగ్గురి మృతి

అహమదాబాద్, మార్చి 1 (పి టి ఐ)

పాంచ్‌మహల్ జిలా. హాలోల్ పట్టణంలో నేడు పోలీసులు జరిపినకాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అహమదాబాద్‌లో సాయంత్రం దేవుడొకడు విద్యార్థులపై కాలు లు జరపగా [illegible] వ్యక్తి మృతిచెందాడు.

పోలీసుల అత్యాచారాలకు నవనిర్మాణ సమితి వారు రేపు "అహమ్మదాబాద్", ఎల్లుండి "గుజరాత్ బంద్"కు పిలుపు నిచ్చారు.

జీవితావసర వస్తువుల కొరత, ధరల పెరుగుదల నివారణకు చర్యలు

జిల్లాకలెక్టర్లకు రాష్ట్రగవర్నర్ సలహా

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మార్చి 1

జీవితావసరవస్తువుల కొరతను పెరుగుతున్న ధరల పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కనిపెట్టుతూ తగు చర్యలను తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ ఖుర్షూ భాయ్‌దేశాయి నేడు సలహా ఇచ్చారు.

జూబ్లీహాలులో నేడు జిల్లాకలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ దేవుండిక జీవితావసర వస్తువుల కొరత ధరల పెరుగుదల ప్రజలలో పెద్దపెటున అసంతృప్తికి కారణమవుతున్నాయనీ అన్నారు. రానున్న నెలలో జిల్లాకలెక్టరు అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసర వస్తువులు తీసుకొనాలని ఆయన సూచించారు

ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడటం వల్ల పంటల పరిస్థితి ముఖ్యంగా కరవుంటు పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలోనే పంటలు దెబ్బతిన్నాయని నిర్ణీత వర్షాల ప్రకారం ధాన్యసేకరణ జరుగడానికి జిల్లాకలెక్టర్లు కృషి చేయాలని గవర్నర్ కోరారు. ధరల పెరుగుదలను అరికట్టడానికై తగు మొత్తంలో అత్యవసర నిల్వలను ఉంచాలని అందూబాయిదేశాయి అన్నారు.

విశాఖపట్టణం శ్రీకాకుళం జిలాలలో పంటలు దెబ్బతిన్న పాంతాలందు సహాయక చర్యలను తీసుకొనడానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని మంజూరు చేసినదని రాష్ట్రంలో ఎక్కడకూడా మంచినీటికొరత ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తపడాలని గవర్నర్ అన్నారు

రాష్ట్రంలో అమలుపరచవలసిన అభివృద్ధి పథకాల దృష్ట్యా ఆర్థికవనరులు, రాబడి మార్గాలను ప్రభుత్వం అవసరతం గమనిస్తూ ఉండాలని భూమిశిస్తు ఇతరరుణాల వసూళ్ళను గురించి జిలా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని ఐదవ పంచవర్ష ప్రణాళిక అమలుకు ఆర్థిక క్రమశిక్షణ వనరుల సమీకరణ అవసరమని గవర్నర్ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలు సమాజంలోని బలహీనవర్గాల అభ్యున్నతికి ఎక్కువ కృషి జరగవలసిఉన్నదనీ ఈ అభివృద్ధిసాధనలో ప్రభుత్వం జిల్లాకలెక్టర్ల పాత్రనే ఎక్కువగా అధారపడవలసిరాగలదని ఆయన అన్నారు తుదిర పరిశ్రమలను అభివృద్ధిపరచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయాలని గవర్నర్ సూచించారు

60కోట్ల ఖర్చుతో కూడుకున్న దుర్భిక్ష నివారణ కార్యక్రమాన్ని అమలుపరచడంలోను, సత్వర అంధ్ర ఆందోళన కాలంలోను జిలా కలెక్టర్లు నిర్వహించిన పాత్రను గవర్నర్ ప్రశంసించారు.

21వ తేదీన అసెంబ్లీ నియోజక వర్గం నుండి రాజ్యసభకు ఎన్నికలు

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్ర విధాన సభ నియోజక వర్గం నుండి రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు మార్చి 21వ తేదీన జరుగుతాయి.

ఏప్రిల్ 2వ తేదీన జరుగు సభ్యులు శ్రీయుతులు కె. వి. రమణారెడ్డి ఎం. ఆనందం. జి. చంద్రమౌళి, ఎం. శ్రీనివాసరెడ్డి. ఎస్. నారాయణప్ప. ఎన్. జోసెఫ్ సభ్యత్వ కాలం ముగుస్తున్నందువల్ల యీ ఎన్నికలు జరుగుతున్నాయి.

ఎన్నికలసమయం ఆమోదించిన తాత్కాలిక కార్యక్రమం ప్రకారం మార్చి 11వ తేదీలోగా నామినేషను దాఖలు చేసుకోవాలి. మార్చి 12న నామినేషన పరిశీలన జరుగుతుంది మార్చి 14 ఉప సంహరణలకు గడువు.

గుజరాత్ ఘటనల వెనుక 'పెద్దకుట్ర'

ప్రధాని హెచ్చరిక: రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 1 (పి టి ఐ)

గుజరాత్ మంటలవెనుక 'మొత్తం వ్యవస్థనే విచ్ఛిన్నం చేసే కుట్ర' ఉన్నదనీ 'ఆదర్శపూరితమైన' యువకుల ఆకాంక్షలను "దుష్టశక్తులన్నీ తలివిగా" తమ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయనీ, దీనికి సంబంధించి ప్రభుత్వానికి సమాచారం అందినదనీ ప్రధాని ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ ప్రధాని పైవిధంగా చెప్పారు

జాతీయత పరిస్థితుల పునరుద్ధరణ కృషిలో తోడ్పడవలసిందని గుజరాత్ విద్యార్థులకూ ఉపాధ్యాయులకూ ప్రజలకూ ఆమె విజ్ఞప్తి చేసారు

అసెంబ్లీని రద్దు చేయాలనే దానితోసహా అన్ని అంశాలనూ పరిశీలించగలమని ఆమె హామీ ఇచ్చారు

దేశంలోని మిగతా ప్రాంతాలలో జరపతలపెట్టిన కృత్యాలనే "బహుశా గుజరాత్‌లో ప్రయోగాత్మకంగా జరుపుతూ ఉండవచ్చు" అని ఆమె అన్నారు

రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఆ తరువాత మౌఖిక వోటు ద్వారా సభ ఆమోదించింది ప్రతిపక్ష పార్టీలు సూచించిన సవరణలు వీగిపోయాయి

ప్రతిపక్ష పార్టీల నాయకులు పదాసంగా మోరారి దేశాయి. వాజపేయి జ్యోతిర్మయి బాసు అంతకుముందు చర్చ సందర్భంలో ప్రసంగించిన అంశాలన్నిటికి ప్రధాని సమాధానమిచ్చారు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏదో చిన్న

(మిగతా 2వ పేజీలో)

అసుపత్రులలో డాక్టరు పదవులు వారంలో భర్తీ

వైద్య శాఖ డైరెక్టర్ ప్రకటన

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలోని 190 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పదవులు 40 సివిల్ సర్జన్ పదవుల భర్తీకను వారం రోజులలోగా భర్తీచేస్తామని ఆరోగ్య వైద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆర్ విశ్వామిత్ర చెప్పారు

రాష్ట్రంలోని ఆస్పత్రులన్నింటిలోనూ సిబ్బందిని పెంచేందుకు కూడా యత్నాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు

నాదారంలో 20 లక్షల ఖర్చుతో క్షకిరణాల ప్రయోగశాల నిర్మితమవుతున్నదనీ. ఆహార పదార్థాలలోనూ ఔషధాలలోనూ కల్తీని అరికట్టడానికి ఈ ప్రయోగశాల తోడ్పడుతుందనీ ఆయన అన్నారు.

సికిందరాబాద్ రేసుకోర్సు మైదానంలో 10 కోట్ల ఖర్చుతో భారీఎత్తున ఆస్పత్రి భవనాలు నిర్మించడం యోచనలోనున్నదని గాంధీ మెడికల్ కాలేజీని, గాంధీ ఆస్పత్రిలోని శిశు ప్రసూతి విభాగాలు మినహా మిగతా [illegible] నిజామ్‌లోనికి మారుస్తారనీ ఆయన అన్నారు.

పంచాంగం

శనివారం, మార్చి 2

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ శుక్ల అష్టమి ఉదయం గం. 10.14 నిముల వరకు తదుపరి నవమి రోహిణీ నక్షత్రం గం. 10.01 నిముల వరకు తర్వాత మృగశిర నక్షత్రం సాయం గం. 9.20 నిముల నుండి గం. 4-51 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకార్యములకూ శుభప్రదం. విషయములకూ శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయముల వ్యాపారపు ఒప్పందములకూ, లక్ష్యంగ సఫలమగును శుభముకాదు.

వ్యాపార రంగం- పండి బంగారముల సాధనలు, షేర్ వర్తకం తగును. నూనెలు నూనెగింజలు, పత్తి, ఆనపకాయ యితర తత్సమముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, 2 మార్చి 1974

కోపంతగ్గని గుజరాత్

గుజరాత్ ప్రజల కోపాగ్ని జ్వాలలు ఇంకా చల్లారలేదు:- అక్కడక్కడ పోలీసుకాల్పులు

జరుగుతునేఉన్నాయి:- కర్ఫ్యూ విధిస్తునే ఉన్నారు:- రాజీనామా చేయమని శాసనసభ్యులపై ఒత్తిడులు కొనసాగుతునే ఉన్నాయి. ఇంతటి తీవ్ర పరిణామాలకు కారణమేమిటి? ఇటివలివరకు పరిపాలన సాగించిన కాంగ్రెస్ పాలకుల అవినీతి ప్రజలలో ఇంతటి ఏహ్యభావాన్ని కలిగించింది:- నాయకుల దుష్పరిపాలన ప్రజల్ని రెచ్చగొట్టింది - ప్రజలు కోపావేశాలను వెళ్లగ్రక్కారంటే ఇంతటి ప్రబలమైన కారణాలు ఉన్నాయి - తమ అసంతృప్తిని వ్యక్తం చేసే నైతిక హక్కు ప్రజలకు ఉందిగా- అసెంబ్లీని రద్దుచేసి నాయకత్వాన్ని మార్చమని అడగడంలో కూడా తప్పులేదు;- ప్రధాన మంత్రికి ఇందుకు వ్యతిరేకంకాదు:- రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమిస్తూ, మొన్న గురువారంనాడు ప్రధాన మంత్రి గుజరాత్ పరిస్థితిని గురించి విపులంగా మాట్లాడారు:- రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడిన తర్వాత అసెంబ్లీ రద్దును గురించి పోట్లాడదామన్నారు:- ప్రస్తుతానికి ఎలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోవడంలేదని గట్టిగా హామీఇచ్చారు,- అన్ని విషయాలు లోతుగా ఆలోచించి, ఆ రోజునే. ఇక నాయకత్వం నుండి తప్పుకోవలసిందని ప్రధాన మంత్రీ, కాంగ్రెస్ అధ్యక్షుడూ కూడా చిమన్‌భాయ్ గారికి తాకీదు ఇచ్చారు:- ఒక పంక ప్రజలకు కంటకంగా, మరోవంక అధిష్ఠాన వర్గానికి తలనొప్పిగా తయారైన చిమన్‌భాయ్ గారిని వదలించుకోవడం ఒక్కటే మార్గమైంది:- గతంలో పొరపాట్లు జరిగాయి:- వాటినెవరూ కాదనడం లేదు;- పరిస్థితులను మళ్లీ మామూలు దారికి తీసుకువద్దామని ప్రధాన మంత్రి అట్టి ప్రయత్నాలు చేస్తున్నారు:- ప్రధాన మంత్రిగారి నుండి సహాయం పొందడానికి ప్రజలు కూడా ఆమెకు తోడ్పడడం అవసరంకదా? చిమన్‌భాయ్ పటేల్‌గారి నాయకత్వంలో పని చేసిన మంత్రుల మీద ఆరోపణల్ని విచారించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కూడా ప్రధాన మంత్రి ప్రకటించారు:- రాజకీయంగా, గుజరాత్ ప్రజలకు కంతకంటే కావలసినదేముంది? ఉన్నపాటున చెప్పిన ప్రతిపని చేయమని ప్రధాన మంత్రిని కాసించే హక్కు ఎవరికీలేదు:- వివేకమూ, విచక్షణా కలిగిన గుజరాత్ ప్రజలు విధ్వంసక శక్తులను అదుపులో పెట్టుకోవాలి - హింసాకాండను ఇక మితిమీరి పోనివ్వకూడదు:- ప్రభుత్వ సిబ్బంది కూడా ఆందోళన కారులతో ఐక్యం కలిపారు:- అసెంబ్లీని రద్దుచేసి తీరాలని బల్లగుద్ది వాదిస్తున్నారు:-

గుజరాత్ ప్రజల కోపాగ్ని జ్వాలలు అంత ఎత్తున ఎగసిపోవడానికి పోలీసుల పాశవిక ప్రవర్తనకూడా ఒక ముఖ్య కారణం:- శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఆఖరు క్షణందాకా గుజరాత్ పరిస్థితిని సక్రమంగా అంచనా వేసుకోలేదు - ఆమెకు సలహాలు ఇచ్చినవారు పెడత్రోవ పట్టించి ఉంటారు:- గుజరాత్ కల్లోలాలు ప్రారంభమై ఇవాళికి యాభై రోజులు - జరగవలసిన మోరాలన్నీ చాలా ఇప్పటికే జరిగిపోయాయి:- చిమన్‌భాయ్‌గారు ఇప్పటికైనా ప్రజాక్షేమేచ్ఛతో వ్యవహరిస్తున్నారా? లేదు:- పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయమని అధిష్ఠానవర్గం సలహాఇస్తేఎకంగా ఆయన శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి, కేంద్ర నాయకత్వాన్ని దెబ్బతియడానికిప్రయత్నించారు:- చిమన్‌భాయ్‌గారు తనంతట తానుగా రాజీనామా ఇచ్చారా?:- అర్థంటుగా అసెంబ్లీని రద్దుచేస్తే తప్ప సమస్య పరిష్కారం కాదట:- ప్రజలకు తృప్తి కలగదట:- ప్రజల కోర్కెల్ని మన్నించాలనే సదభిప్రాయం ఎప్పటినుండికలిగిందో గాని, అసలు పార్టీ సభ్యులలో ఎంతమందికి అసెంబ్లీ రద్దు చేయాలని ఉందో ఆయనకు తెలియదట:- అసలు తమ పార్టీ సభ్యులతో ఈ మధ్య అంతగా కలసి మాట్లాడడం లేదట:- అలాంటి రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏహ్యభావంతో "వద్దు మొర్రో" అని గోలపెట్టారంటే అందులో ఆశ్చర్యమేమీలేదు:- ఇందిరాగాంధీగారికి కూడా వారిని ఏమి చేయాలో తెలుసు:- అందుకే, ఆయన అసెంబ్లీనుండి మాను కొంటానంటే, అసెంబ్లీ సభ్యత్వం నుండే కాదు,అసలు పార్టీనుండే వెళ్లిపొమ్మన్నారు:- అంతపనిచేస్తేగాని చిమన్‌భాయ్ గారి ఆట కట్టేటట్టు కనిపించలేదు:- ఆయనను పార్టీనుండి వెలివేయడం గుజరాత్ పార్టీని శాశనం చేసే కార్యక్రమానికి నాందీ ప్రస్తావన మాత్రమే:- శాశన కార్యక్రమం ఇంకాపూర్తి కావలసి ఉంది:- పారిస్థాయిలో ఈ చర్యతీసుకొన్నంతమాత్రాన చాలదు — గుజరాత్ ఆర్థిక సమస్యలకు పరిష్కారాలు రూపొందించవలసిన అవసరం ఉంది:- ఆహార సరవరాలు మెరుగుపరచవలసి ఉంది:- వీటన్నింటికి ముందు అక్కడ శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపరచటం అవసరం - ఇందులో ప్రజల సహకారం కావాలి:- "అతి" ఏ సందర్భంలోనూ మంచిదికాదు.

ప్రధాని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

పాటిదికాదనీ. "మొత్తం దేశమంతటా కోట్లాది ప్రజల" జీవితాలకు సంబంధించినదనీ. కాబట్టి అతి వేతను గుర్తించి తదనుగుణంగా వ్యవహరించవలసిందనీ పత్రికా పార్టీలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చవాన్ చిన్న పత్రికాధిపతులు ఎడిటర్ లు దేవస్థానాల ట్రస్టీలు నిరోధక చర్యలలో కూడినదని ఆమె అన్నారు

శ్రీ మురార్జీదేశాయ్ చేసిన అవినీతి ఆరోపణలంగురించి పస్తావినూ అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు అవసరమేనని ఆమె అంగీకరించారు

పత్రికలనుండి అబద్ధపు ఆరోపణల వస్తు దే నుంతి పదవిలో ఉన్నప్పుడే శ్రీ దేశాయ్ ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆమె అన్నారు

సినిమా టిక్కెట్ బ్లాక్‌మార్కెటింగ్ నిరోధానికై విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 1

అంతనగరాలలో సినిమా హాలులవద్ద టిక్కెట్లు బాహాటంగా బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారనీ, అసలు ధరకు రెట్టింపు ధరకు టిక్కెట్లు అమ్ముతున్నారనీ, ధియేటర్ల యజమానులు ఈ బ్లాక్ మార్కెటింగును అరికట్టాలనీ రాష్ట్ర చలనచిత్ర పేక్షకసమితికమిటీ కన్వీనర్ శ్రీ ఎస్ రామచంద్రరావు జాయింట్ కన్వీనర్ శ్రీ డి. సుధాకరరావు ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

సినిమా టిక్కెట్ల బ్లాక్ మార్కెటింగ్ వెంటనే నిలిపివేయని పక్షంలో తమ సమితి సభ్యులు ధియేటర్లవద్దకు వచ్చి ప్రభుత్వ సహాయంతో, పోలీసుల సహాయంతో దానిని అపివేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

సినిమా టిక్కెట్ల రేట్లు హెచ్చింపు వల్ల సామాన్య ప్రజలకు ఎంతో ఇబ్బందికలుగుతుందనీ ఈ విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని వారు కోరారు.

ఖనిజాల అన్వేషణకు అభివృద్ధికి అధికంగా నిధుల ఆవశ్యకత

సాంకేతిక సదస్సులో జి. రామనాథన్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1

ఇనుముదరకు తగ్గుతూ ఇనుప ఖనిజం పరను నిర్మించుటలని జాతీయ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఉద్యమించు జి రామనాథన్ నేడు సూచించారు.

జాతీయ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ దేశంలో ఇనుప ఖనిజాన్ని ఉత్పత్తిచేసే ప్రధాన సంస్థ ఎగుమతిచేసే ఇనుపఖనిజానికగాని స్వదేశంలో ఉపయోగించే ఇనుప ఖనిజానికగాని సరసన ధర నిర్ణయించాలని కోరుతున్నారని ఆయన అన్నారు.

ఈ కార్పొరేషనకు వలసిన నిధులను పొదన సంపత్తిని సమకూర్చుట తగిన లాభాలను సంపాదించడమేకాక ఖనిజాభివృద్ధి కూడా సాధించగలదని శ్రీ రామనాథన్ పేర్కొన్నారు

భారతీయ ఖనిజ ఇంజనీర్లసంస్థ అరవై వార్షిక సాంకేతిక సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొనేటూ ఆయన ఇప్పటివరకు సందర్భాలలో తప్ప అంతవు తక్కువకాన్న సాంకేతిక నిష్ణాతుల దిగుమతి చేసుకున్న యంత్రసామగ్రితో తగినంత అభివృద్ధిని సాధించలేదని అన్నారు గనుల పరిశ్రమకి సుశిక్షితమైన అంగబలం అవసరమని ఈ రంగంలో విస్తృతంగా పరిశోధనల అవశ్యకతకలదని శ్రీ రామనాథన్ వివరించారు.

ఆకాశవాణి, పరిసరాలు తదితర కాలుష్యాల నివారణకై కొన్నిచోటులు ఇనుప ఉక్కు పరిశ్రమకు పాతిపదిశలను ఏర్పరుచుకుంటున్నాయని మనకు సువిశాలమైన దేశం కాబట్టి ఇనుప ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతిచేసే బదులు మనదేశంలోనే ఉక్కు ముద్దలు, కడ్డీలు స్వాంతి ఇనుమును ఉత్పత్తిచేయవచ్చునిరామనాథన్ అన్నారు.

ఇనుప ఖనిజం మనకు బాగా లభిస్తున్నదని బుదవ ప్రణాళికా కాలంలో మూడుకోట్ల ముప్పదిఐదు టన్నులు అగుట పణాళికలో ఉదుకోట్ల టన్నులు ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయగలుగుతుండేమేకాక మనదేశంలోని ఉక్కు ఫ్యాక్టరీలకు వలసినంత ఖనిజాన్ని సరఫరా చేసుకొనగలమని ఆయన అన్నారు.

మన దేశానికి బాగా లభిస్తున్నా బొగ్గు, ఇనుపఖనిజం, మాంగనీస్ సున్నపురాయి బాక్సైట్ నిల్వలు కలవని, పరిశోధనలు చేయడంవల్ల ఇంకా కొత్తఖనిజాలు లభించే అవకాశాలున్నాయని రామనాథన్ అన్నారు.

ప్రస్తుతం మనం సరీగా 175 వేల టన్నుల రాతివెంది ని ఉపయోగించుకుంటున్నామని ఈ సంఖ్య అతి త్వరలో పదిలక్షల టన్నుల రాతి వెంది అవసరం కావచ్చని, రాగి అవసరం కూడా పెరిగి 240 వేల టన్నులకు పెరగవచ్చని తుత్తునాగం అవసరం ఐదు-పది టన్నులకు పెరగవచ్చని ఆయన పేర్కొన్నారు.

పుదుచ్చేరిలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అన్నాడి.ఎం.కె.యత్నం

పుదుచ్చేరి, మార్చి 1 (పి.టి.ఐ.)

అన్నా డి ఎం. కె. కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ రామస్వామి నేడు లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ ఫిలీలాన్ను కలుసుకొని తమ పార్టీ తగు మెజారిటీతో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో ఉందని నమ్మబలపడానికి ప్రయత్నించారు.

సుమారు 45 నిముషాలపాటు ఆయన గవర్నరుతో మాట్లాడినప్పుడు ఆయనతో పాటు మాజీ మంత్రి డి రామచంద్రన్, పుదుచ్చేరినుండి పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైన శ్రీ బాలపొన్నూర్ సి పి ఐ తమిళనాడు శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం కళ్యాణసుందరం, పుదుచ్చేరి సి పి ఐ కార్యదర్శి శ్రీ ఎన్ గురుస్వామి ఉన్నారు.

30 మంది సభ్యులు గల అసెంబ్లీలో 12 మంది అన్నా డి. ఎం. కె సభ్యులు, ఇద్దరు సి పి ఐ సభ్యులతో సుస్థిర ప్రభుత్వాలను నెలకు ఏర్పాటు చేయగలమని శ్రీ రామస్వామిని విలేకరులు ప్రశ్నించగా ప్రభుత్వమేర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ తనకు లభించగలదని ఆయన విశ్వాసాన్ని ప్రకటించారు.

సికిందరాబాద్‌లో ఒకే పూట నీరు

హైదరాబాదు, మార్చి 1

విద్యుచ్ఛక్తి సరవరాను ఆపివేసున్న కారణంగా ఈ నెల 3వ తేదీ నుండి శివ తేదీ వరకు సికిందరాబాద్‌లో సాయంత్రం పూట నీటి సరవరా ఉండదు ప్రొద్దున ఒకే పూట ఉంటుంది అందువలన ఈ ప్రాంతం వాడు తగినంత నీరు నిల్వ చేసి ఉంచుకోవాలని మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ తెలిపి పరుస్తున్నారు.

తిండిగింజల పంపిణీ లోపాలవల్ల కల్లోల స్థితి ఏర్పడే ప్రమాదం

రాజ్యసభ సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ మార్చి 1 (పి.టి.ఐ)

న్యాయంగా తిండిగింజల పంపిణీ జరుగనట్లయితే దేశవ్యాప్తంగా తిండికోసం మరణాలు, కొట్లాటలు పొంగిపొర్లుతాయని ఇవాళ రాజ్యసభ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

మహారాష్ట్రకు తిండిగింజల సరిగా పంపిణీ జేయకపోతే అక్కడ మధ్యలు ప్రారంభమవుతాయని సభ్యులన్నారు

ఆహారానికి దేశంలో తిండిగింజల కొరతలేదని సభ్యులందరూ ఏకాభిప్రాయాన్ని ప్రకటించారు

ఒక సావధాన ప్రశ్నపై జరిగిన చర్చలోనికి వాయకుడు శ్రీ ఎన్ జి గోరే సర్వాను పాటించి లాభాలు చేసి పాలకులలో సంపదకా చేరుతున్న బియ్యాన్నమంతా అయన సభలో చూపించి మనుషులు తినదానికిని ఎంతమాత్రం యోగ్యంగాలేవని అయన అన్నారు

త్రిపాఠీ రాయినాయి అనే ఇండిపెండెంట్ సభ్యుడు ఆ బియ్యాన్ని పరుసగా సభ్యులందరికి చూపించి దిప్యూటి చెర్మన్ ద్వారా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బి పి యోర్కాకు అందిచేశారు.

తరవాత మాట్లాడుతూ తిండిగింజలిచ్చి బతకుమంటే ప్రజలు తిండిగిడకపోతే పిల్లలు చేస్తారని శ్రీ గోరే హెచ్చరించారు.

గుజరాత్ పరిస్థితి దేశమంతటా ఏర్పడగలదని శ్రీ జి పి మాథూర్ (జనసంఘ్) అన్నారు.

రాష్ట్ర ఖనిజ సంపదను పూర్తిగా వినియోగంలోకి తెచ్చే ఏర్పాట్ల ఆవశ్యకత

గనుల ఇంజనీర్ల సంస్థ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆర్థిక మంత్రి రామచంద్రారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 1

వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజ సంపదను పూర్తిగా వినియోగంలోకి కొనసాగించడానికి శాస్త్రీయ పద్ధతులతో గనుల తవ్వకానికి తోడ్పడేలాని గనుల ఇంజనీర్ల రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి నేడు తెలిపారు

రాష్ట్రంలో ఖనిజ వనరులు అపారంగా ఉన్నప్పటికీ, బొగ్గు లభ్యత ఇతర ఖనిజ సంపదను వినియోగంలోకి తీసుకొనడంలో మందకొడితనం వల్ల ఆర్థిక మంత్రి విచారం ప్రకటించారు

గనుల ఇంజనీర్ల భారతీయ సంస్థ అనుబంధ శాఖగా సమావేశాన్ని ఇక్కడ ప్రారంభించిన అతిథి ప్రసంగించిన ఆయన పరిశోధనా సంస్థ జాతీయ పరిశోధనా కేంద్రం పారిశ్రామిక పరిశోధనా సంస్థలు చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు

రాష్ట్రంలో సున్నపురాయి, బొగ్గు, అభ్రకం, గార్నెట్, ఇతర ఖనిజ వనరులు అపారంగా ఉన్నాయి. ఇనుపఖనిజం వనరులు కూడా పరిమితంగా ఉన్నాయి. సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తిని హెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి యించినదని పరిశ్రమల శాఖ కొరతను అధిగమించడంలో తద్వారా రోడ్డు రవాణాలో ఏర్పడ్డ సమస్యలు ఎదురవ్వకుండా తదితర పరిశ్రమల స్థాపనకు అవకాశాలు అపారంగా ఉన్నాయని ఆయన దిప్పారు విదేశాలకు ఎగుమతి చేయడానికి అధికం ఉత్పత్తిని పెంచాలని కూడా ఆయన సూచించారు.

ఖనిజ సంపదను ఉపయోగించుకునే పరిశ్రమల స్థాపనలో గనుల ఇంజనీర్ల సంస్థ తోడ్పడగలదనే ఆశాభావాన్ని శ్రీ రామచంద్రారెడ్డి వెలిబుచ్చారు

అయ్యారంగనులలో లభించే ఇనుప ఖనిజం, సింగరేణి గనులలో లభించే బొగ్గును ఉపయోగించుకుని ఇనుము ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్రంలో నాపించే ప్రతిపాదనను ఖనిజ పరిశ్రమ జాతీయ పరిశోధనా సంస్థ పరిశీలిస్తున్నదని పరిశోధనా సంస్థ డైరెక్టర్ గనుల ఇంజనీర్ల జాతీయ సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ వి. ఎ. అల్లేకరి అధ్యక్షోపన్యాసంలో చెప్పారు ఆ ముడి సరుకుల నాణ్యాన్ని పరీక్షిస్తున్నారని కూడా ఆయన తెలిపారు.

రాష్ట్రంలో చిన్నచిన్న గ్రానైట్ గనులు అనుకూలంగా ఉన్నాయనీ కాని గనుల యజమానులు తమకు తాము ఫ్యాక్టరీని స్థాపించలేదు కాబట్టి ఫ్యాక్టరీని స్థాపించే విధానాన్ని కూడా లోహ పరిశ్రమ జాతీయ పరిశోధనా సంస్థ పరిశీలిస్తున్నదని ప్రొఫెసర్ అల్లేకర్ తెలిపారు.

ఖనిజోత్పత్తి అభివృద్ధి విషయాల జాతీయ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఆర్. పి. కిషూర్ పసంగిస్తూ ఖనిజ సంపదకు సంబంధించిన విస్తృత వివరములతో పాటు, సంమిత వనరులను కూడా వినియోగంలోకి తీసుకురావాలనీ, పరిశోధనా కేంద్రాలను ఎక్కువగా స్థాపించి, సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇవ్వాలని చెప్పారు.

ఇథియోపియా రాజధాని నగరంలోని సైనికుల తిరుగుబాటు

అడిస్ అబాబా, మార్చి 1

జీతం ఎక్కువ చేయాలని కోరుతూ అరుగుతున్న తిరుగుబాటులో ఇథియోపియన్ రాజధాని నగరంలోని సెన్యంకూడా చేరినది అంతేగాక నగరంలోని ముఖ్యమైన కూడలిలన్నిటినీ చుట్టుముట్టి వేసినది. ఈ తిరుగుబాటు తర్వాత చక్రవర్తి హెయిలెసెలాసీ ఎక్కువ జీతం ఇవ్వడానికి అంగీకరించడమేగాక కొంత మంత్రివర్గంలో ఇద్దరు అనారోగ్యం మంత్రులుగా నియమించారు. సైనికులు రాజభవనాన్ని మాత్రం చుట్టుముట్టలేదు. చక్రవర్తి విధేయులమై ఉంటామని ప్రకటించారు.

జౌళి పరిశ్రమపై కొత్త విధానం ప్రకటన: ఆలస్యమయ్యే సూచన

న్యూఢిల్లీ మార్చి 1 (పి.టి.ఐ)

జౌళి పరిశ్రమకు సంబంధించిన కొత్త విధానాన్ని ప్రభుత్వం ప్రకటించడానికి మరికొంత వ్యవధి పట్టవచ్చు.

నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత సమాధానమిస్తూ జౌళి పరిశ్రమలో నిరసన అదుపునకు సంబంధించిన స్వచ్ఛంద పథకాన్ని ఈనెలాఖరువరకు పొడిగించవచ్చని తెలియ జేశారు.

మహారాష్ట్ర శాసనసభ పట్లఅమర్యాదచూపలేదు

కర్నాటక అసెంబ్లీలో చర్చపై స్పీకర్ ప్రకటన

బెంగుళూరు, మార్చి 1 (పి.టి.ఐ)

కర్నాటక రాష్ట్రవిధానసభలో శనివారపై అదిలాబాద్ తీర్మానంపై జరిగిన చర్చలో మహారాష్ట్ర విధానసభపట్లగాని విధానపరిషత్తుపట్లగాని ఎట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరగలేదని కర్నాటక విధానసభ స్పీకర్ శ్రీమతి కె. ఎస్. నాగరత్నమ్మ అన్నారు.

కర్నాటక విధానసభ తీర్మానాలపై మహారాష్ట్ర విధానసభలో జరిగిన చర్చలను గూర్చి కొందరు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చినపై ఆమె పై విధంగా చెప్పారు.

మహారాష్ట్ర శాసనసభలో జరిగినదానిపై పత్రికలలో వెలువడిన వార్తలను తాను లెక్కలోకి తీసుకోనవలసిలేదనీ, కర్నాటక విధానసభలోని చర్చను గురించిన అధికారి నివేదిక బాలాలని మహారాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ మహారాష్ట్ర విధానసభలోని తీర్మానాన్ని గురించిన అధికారి నివేదిక కాలాలని కర్నాటక ప్రభుత్వం కూడా కోరుతుందని ఆమె అన్నారు.

జగిత్యాల తాలూకాలో మశూచి వ్యాప్తి: ఐదుగురి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, మార్చి 1

జగిత్యాల తాలూకాలో మశూచి వేగంగా వ్యాపిస్తున్నదనీ ఈ వ్యాధి ఇంతవరకు 50 మందికి సోకిందనీ, వీరిలో ఐదుగురు మరణించారనీ.

మశూచి నిర్మూలన పథకం రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం. సి. అప్పారావు ఈ పాంతాన్ని సందర్శించి వచ్చినకరువాత, పత్రికా విలేకరులతో మాటాడుతూ, మొదటనే తగిన నివారక చర్యలు గైకొనకపోతే వ్యాధి ఈ పాంతంలో అధ్యాయమవడమేకాక ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

వ్యాధినివారణకై ఇప్పటివరకు గైకొన్న చర్యలను వివరిస్తూ ఆరోగ్యశాఖ సిబ్బంది ఈ పాంతంలో ప్రజలకు టీకాలు ఇస్తున్నారనీ, స్థానిక రాజకీయనాయకుల సహకారం వల్ల పనిచురుగుగా సాగుతున్నదనీ ఆయన చెప్పారు

ఇదే తాలూకాలోని వేములవాడలోనూ, ధర్మపురిలోనూ త్వరలో పెద్దమొత్తం టీకాలు అందుగనున్నాయనీ, ఈ ప్రాంతం మశూచివ్యాపిస్తున్నందువల్ల ఈ ప్రాంతంలో ప్రజలేగాక, ఈ ఉత్సవాలకు వచ్చే పతివ్యక్తికి టీకాలు ఇవ్వడం అవసరమనీ అందుకు తాము చర్యలు గైకొంటున్నామనీ ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లో లిబియా అధ్యక్షుని ప్రకటనపై రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ మార్చి 1 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌లో ఇటీవలలిబియా అధ్యక్షులు గడాఫీలా మాటాడిన విధంగా పాకిస్తాన్ ప్రజలు మాటాడటంలో ఆశ్చర్యం ఏమీలేదనీ ఇటీవల ఉత్పత్తిశాఖ సహాయ మంత్రి ఉద్యోగులకు నేడు లోక్‌సభలో తెలిపారు.

పాకిస్తాన్‌తో స్నేహపూర్వక సంబంధాలు కోరే వారంతా ఆ విధంగానే వ్యవహరిస్తారని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఇస్లామిక్ రాజ్యమైనందున దానికి తుర్కిస్థాన్‌తో కలిసి లిబియా పూర్వమధ్య ఇస్తామని కిందటిరోజు చేసిన ప్రకటనను ప్రభుత్వం గమనించినదా అని ఎన్. జి. గోరే ప్రశ్నించగా మంత్రి విద్యాధరణ్ శుక్లా పై విధంగా తెలిపారు

ఎం.బి.బి.ఎస్ మొదటి సంవత్సరం పరీక్షలు

హైదరాబాద్, మార్చి 1

ఉస్మానియా ఎం.బి.బి.ఎస్. (ఇంటిగ్రేటెడ్‌కోర్సు) మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 4న ఉదయం 10 గంటలనుండి పారంభమౌతాయనీ, ఉస్మానియా యూనివర్సిటీలోని మూడు మెడికల్ కాలేజీలవిద్యార్థులకు పరీక్షాకేంద్రం గాంధీమెడికల్ కాలేజీలోనే ఉంటుందనీ వరంగల్ కాకతీయ మెడికల్‌కాలేజీ విద్యార్థులు గాంధీమెడికల్ కాలేజి హస్టల్‌నుండిహాల్‌టిక్కెట్లుపొందవచ్చునని మిగతా రెండు మెడికల్ కాలేజీల విద్యార్థులు తమ కాలేజీల ప్రిన్సిపాల్‌ల నుండి హాల్ టిక్కెట్లు పొందవచ్చునని పరీక్షా విభాగం అధికారి తెలియజేశారు.

తమిళనాడులో జవుళి కార్మికుల సమ్మె విరమణ

మద్రాసు, మార్చి 1 (పి.టి.ఐ)

తమిళనాడులో 28 రోజులనుండి సమ్మె చేస్తున్న జవుళికార్మికులు ఒక్క మిల్లులో తప్ప సమ్మెను నిన్న విరమించారు.

రాష్ట్రకార్మికశాఖ మంత్రి సమక్షంలో యజమానుల ప్రతినిధులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు మధ్య ఒప్పందంకుదిరిన అనంతరం సమ్మె విరమణకు నిర్ణయించారు.

ఒమాన్ మంత్రి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ సందర్శన

హైదరాబాద్, మార్చి 1

ఒమాన్ అభివృద్ధి వ్యవహారాల మంత్రి డాక్టర్ కరీమ్ అహమ్మద్ అతహరీమ్ నేడు రామచంద్రాపురంలోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని సందర్శించారు

జనరల్ మేనేజర్ శ్రీ తరియప్ప ప్రభృతులు ఆయనకు స్వాగతంచెప్పి, ఫ్యాక్టరీని చూపించారు.

న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి 55వేల టన్నులకు పెంచడానికి ఏర్పాట్లు

నేషనల్ న్యూస్‌ప్రింట్ సంస్థకు 134 లక్షల రుణం మంజూరు

న్యూఢిల్లీ మార్చి 1 (పి.టి.ఐ)

దేశంలో ప్రస్తుతం న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిచేస్తున్న ఏకైక సంస్థ నేషనల్ న్యూస్ ప్రింట్ పేపర్ మిల్స్ అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం నుండి 1 కోటి 34లక్షల రుణం లభిస్తుంది

ఈ సంస్థలో సాలుకు 67,000 టన్నుల న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి చేయగల అవకాశమున్నా ప్రస్తుతం 45వేల టన్నుల న్యూస్ ప్రింట్ మాత్రమే ఉత్పత్తి అవుతున్నది ప్రస్తుతం కేంద్రం నుండి లభించే సహాయంతో ఉత్పత్తిని 1974-75 సంవత్సరంలో 55వేల టన్నులకు పెంచుతారు

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ పారిశ్రామికాభివృద్ధికై బడ్జెట్‌లో ప్రతిపాదించిన 47కోట్ల 21 లక్షలలో ఈరుణం కిందుమీదు కూడా ఉన్నది ఇదికాక హిందూస్థాన్ కిలోస్ సంస్థకు 1 కోటి 78 లక్షలు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ సంస్థకు 2 కోటు, నేషనల్ ఇన్డస్ట్రియల్ కంపెనీకి 46లక్షల రుణం కూడా ఈ మొత్తంలో ఉంది.

నగరంలో నేడు

సాయం గం 6-30 గంటలకు మల్కాపేటలోని స్వామి వివేకానంద శతజయంతి ఉన్నత పాఠశాల 10వ వార్షికోత్సవం. స్వామి వివేకానంద 112వ జయంతి ఉత్సవం.

సికింద్రాబాద్ రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి నిర్గతానందజీ అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు.

గుజరాత్ గవర్నర్‌కు మరో సలహాదారు

న్యూఢిల్లీ, మార్చి 1 (పి.టి.ఐ)

గుజరాత్ గవర్నర్ రెండవ సలహాదారుగా శ్రీ కె. టి. సతారావాలాను ప్రభుత్వము నియమించినది.

ఈజిప్టు-అమెరికా మధ్య దౌత్యసంబంధాలపునరుద్ధరణ

కైరోలో కిసింజర్‌తో సంభాషణల అనంతరం

అధ్యక్షుడు సాదత్ ప్రకటన

కైరో, మార్చి 1 (రాయిటర్)

అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కు ఈజిప్టు సందర్శనకు ఆహ్వానించినట్లు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న ప్రకటించారు.

ఈజిప్టు-అమెరికా మధ్య దౌత్య సంబంధాలను 7 సంవత్సరాల తర్వాత పునరుద్ధరిస్తున్నట్లుకూడా సాదత్ ప్రకటించారు.

అమెరికా విదేశాంగమంత్రి కిసింజర్‌ను కలుసుకొన్న అనంతరం ఈజిప్టు అధ్యక్షుడు పై విధంగా చెప్పారు.

తమిళనాడులో వైద్య విద్యార్థులు, హౌస్‌సర్జన్ల సమ్మె విరమణ

మద్రాసు, మార్చి 1 (పి.టి.ఐ)

తమిళనాడులో వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్లు సమ్మె విరమించడంతో రాష్ట్రంలోని అన్ని వైద్యకళాశాలలు నిన్న తిరిగి తెరిచారు.

అరబ్ అమీరైట్‌తో వాణిజ్య స

టెండర్లను కోరుతూ ప్రకటన

దిగువ తెల్పిన పనులకు కేంద్ర పి. డబ్ల్యు. డి లో ఆమోదింపబడిన అర్హులైన కంట్రాక్టరు మరియు రాష్ట్ర పి.డబ్ల్యు డి, ఎం. ఇ. ఎస్. మరియు రైల్వేలో సరైన జాబితాలోని వారి నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (ఏ అండ్ టి), ఇంటినెం. 8-4-847, బర్కత్‌పురా హైదరాబాదు-500027, (ఆం. ప్ర) వారిచే సీలువేయబడిన ఐటమ్‌రేటు టెండర్లు 15-3-74వ తేదీ మధ్యాహ్నం 3-00 గంటలోగా స్వీకరింపబడును.

పని పేరు	టెండరు అంచనా పైకం	ధరావతు పైకం	టెండరు ఖరీదు (వాపసు ఇవ్వబడదు)	కాం పరిమితి
	రు.	రు.	రు	
భీమవరంలో పోస్ట్ ఆఫీసు నిర్మించుట. లోపలి మరియు బాహ్య సర్వీసులతో సహా	4,24,785/-	10,620/-	15+3½% సేల్స్ టాక్స్	16 (పదహారువేలు)

టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. ధరావతు పైకంను రిజర్వు బ్యాంక్‌లో గ్యారంటీ ఇవ్వబడిన ఏ షెడ్యూలు బ్యాంకులోనైనా డిమాండ్ డ్రాఫ్ట్‌గా గాని లేదా కాల్‌రసీట్ డిపాజిట్‌గా గాని చెల్లించి సదరును టెండరువారు విడిగా పరిపాలి సంబంధనలు మరియు టెండరు ఫారాలను ఈ కార్యాలయము నుండి ప్రతి సెట్‌కు రు. 16/- మరియు 3½% సేల్స్‌టాక్స్‌ను చెల్లించి, ప్రస్తుత ఇరిజనల్ ఇనకమ్‌టాక్స్ సర్టిఫికేట్ మరియు ఎస్టిమేట్ జాబితాను చూపించి 13-3-74వ తేది మధ్యాహ్నం 3-00 గంటలవరకు పనిచేయు రోజులలో పొందవచ్చును.

పై తెల్పిన విధంగా ధరావతు పైకాన్ని డిపాజిట్ చెయ్యని కంట్రాక్టర్ల టెండర్లు నిరాకరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
సివిల్ డివిజన్ (ఏ అండ్ టి) హైదరాబాదు-500027

వసతి కావలెను

దిగువ ప్రాంతాలలోగాని లేదా చుట్టుపక్కలగాని 25/30 ట్రైనీలకు మరియు ట్రైనింగ్ సెంటర్ బాడుగకు/లీజుకై గృహవసతి కావలెను.

శాంతినగర్
ఎ. సి. గార్డు
మసాబ్ ట్యాంక్
పంజాగుట్ట
సోమాజిగూడ
బేగంపేట

వివరాలను డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ది ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్, సెంట్రల్ ఆఫీసు, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-500001 కు పంపవచ్చును.

బూరుగంపహాడ్ సమితిలో పది హరిజన కాలనీల నిర్మాణం

కొత్తగూడెం, మార్చి 1 (పి. టి. ఐ)

బూరుగంపహాడ్ పంచాయతీ సమితి ప్రాంతంలో 5,94,000 రూపాయల ఖర్చుతో హరిజన గిరిజనులకు 330 ఇళ్ళు కలిగిన పది కాలనీలను నిర్మిస్తారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సీతారామయ్య ఈ వివరం ప్రకటించారు.

సవరణ

ఈ పత్రికలో ప్రచురింపబడిన కర్ణాటక సేట్ లాటరీ 57 వ డ్రా ఫలితాలలో ఐదవ సిరీస్‌లో నాలుగవ బహుమతి కరకు నెంబరు 19770182 గాక 19772982 గాను, ఐ ఏ సిరీస్‌లో అయిదవ బహుమతి కరకు నెంబరు 20918 గాక 03918 అని గ్రహించవలెను.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కిష్టమైన కాలమునందైనా శ్రీ పురుష సంబంధములను గుప్త రోగములు వచ్చిన యెడల 50 సంవత్సరముల అనుభవమును పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (Govt. Regd.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుంజి పొందగలరు. మీకిష్టమైన సంకోచము అవసరములేదు. పొరపాటులతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స అందుపరుచును. చికిత్స విషయములు రహస్యముగా ఉంచబడును. సంప్రదించు వేళలు ఉదయం 9.00నుండి రాత్రి 9.00.

కుల్దీప్ మెడికల్ హాల్
మొఘల్‌జాహీరోడ్,
మోజంజాహీ మార్కెట్ వద్ద
హైదరాబాద్, ఫోన్: 52287
(Khan & Sons)

ఆందోళన ఉధృతం చేయాలనిజూనియర్ డాక్టర్ల నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1

రాష్ట్రంలో గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు తమ సమస్యల పరిష్కారంపట ప్రభుత్వం ఎంతో జాగు చేస్తున్నందువల్ల తమ ఆందోళనను తీవ్రతరం చేయాలని నిశ్చయించారు.

శ్రీరామచంద్ర కిరార్‌సింగ్ అనే దివ్యదేహలేఖక, పార్లమెంటులో కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ చేసిన ప్రకటన కూడా రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్ న్యాయమైన కోర్కెలను సమర్థిస్తున్నాయనీ ఈద్రష్టా తమ న్యాయమైన కోర్కెలకు మద్దతు తెలుపుకొనడానికై శాసన సభ్యులను, ప్రజా ప్రముఖులను, మేధావులను, కలుసుకొనాలని రాష్ట్ర జూనియర్ డాక్టర్ల సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్‌గా ఐ. ఎ. ఎస్. అధికారిని నియమించాలనే ప్రభుత్వ ప్రతిపాదనపట జూనియర్ డాక్టర్ సర్వసభ్య సమావేశం నిరసన తెలియజేసింది. ఆరోగ్యశాఖ కార్యదర్శి సాయివరకూ వైద్యవృత్తిలో నిపుణులనే నియమించాలని ఈ సమావేశం కోరింది. వైద్యవృత్తిలోని సీనియర్లందరూ ఈ పతిపాదనకు వ్యతిరేకించాలనికూడా ఈ సమావేశం కోరింది.

శాసనసభ్యుడు శ్రీ విజయభాస్కరరెడ్డి తమ న్యాయమైన ఆందోళనను సమర్థిస్తున్నందుకు ఆయనకు ఈ సమావేశం కృతజ్ఞత తెలియజేసింది. అదేవిధంగా మిగతా శాసన సభ్యులుకూడా తమ మద్దతును జూనియర్ డాక్టర్లకు అందించాలని ఈ సమావేశం కోరింది.

రాష్ట్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తమ ఆందోళనకు ప్రోత్సాహం అందజేస్తున్నందుకుకూడా ఈ సమావేశం కృతజ్ఞత తెలియజేసింది.

గుజరాత్ విధానసభ రద్దుకు లోక్‌సభలో గాయక్వాడ్ అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 1 (పి. టి. ఐ)

గుజరాత్ విధాన సభను తక్షణమే రద్దు చేయాలని నిన్న లోక్‌సభలో పతేసింగ్ రావు గాయక్వాడ్ ఇందిరాగాంధీని కోరారు.

రాష్ట్రపతి ప్రసంగంపై పొందబడిన చర్చలో పాల్గొంటూ శ్రీ గాయక్వాడ్ గుజరాత్‌లో జరుగుతున్న పోలీస్ అత్యాచారాలపై న్యాయ విచారణను జరిపించాలని కోరారు.

ప్రజలకు ఆహారధాన్యాలు జీవితావసరసరుకులు సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావన లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. విమర్శీభాయపటేల్ మంత్రివర్గంపై గల అవినీతి ఆరోపణం గురించి ప్రభుత్వ వైఖరిని రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించలేదని ప్రజల పట్ల కేంద్రం నిర్వహ్యానికి ఇది తార్కాణమని గాయక్వాడ్ అన్నారు.

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 1 (పి.టి.ఐ)

ఇటీవల ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో కొన్ని పోలీస్‌గుండాలు గూండాచర్యలు జరగడంపై రాజ్యసభలో నిన్న ప్రతిపక్ష సభ్యులు చర్చను కోరగా చైర్మెన్ నిరాకరించడంతో ప్రతిపక్షం కాంగ్రెస్, జనసంఘం, మార్క్సిస్టు, సోషలిస్టుపార్టీల సభ్యులు వాకౌట్ చేశారు.

నిరేన్‌ఘోష్ (మార్క్సిస్టు) ఈ అంశాన్ని చర్చకు తేదలచగా పీతాంబరదాస్ (జనసంఘం) మహావీర్‌త్యాగి (ప్రతిపక్ష కాంగ్రెస్) ఎన్. జి. గోరే (సోషలిస్టు) ఆయనను బలపరచారు.

సక్రమంగా లైబ్రరీ సెస్సు వసూలుకు మంత్రి సూచన

కరీంనగర్, మార్చి 1

గ్రంథాలయ సంస్థల ఆర్థిక పటిష్టతకు, మున్సిపాలిటీలు, పంచాయతీల నుండి సక్రమంగా గ్రంథాలయ సెస్సు వసూలు చేయుంచి, గ్రంథాలయ నిధికి జమ అయ్యేటట్లు చూడడం ప్రభావనని జిల్లాలోని అధికారులు, అనధికారులు ఇందుకు తమ సహకారాన్ని అందజేయాలని రాష్ట్ర యాత్రాభివృద్ధి, గ్రంథాలయాలశాఖ మంత్రి డాక్టర్ దేవానందరావు, ఇటీవల ఇక్కడ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాలు స్వంత భవనాలు కలిగి ఉండటం అత్యవసరమని చెబుతూ, తెలంగాణాలో ఇప్పటికి అరు జిల్లా గ్రంథాలయ సంస్థలు స్వంతభవనాలు కలిగి ఉన్నాయని మిగతా జిల్లా గ్రంథాలయ సంస్థలు గూడ స్వంతభవనాలు ఏర్పరచుకోనేటట్లుచూడటం ప్రభుత్వ విధానమని చెప్పారు.

ఇక్కడ కేంద్ర గ్రంథాలయాన్ని మంత్రి దర్శించారు. గ్రంథాలయోద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వరిస్తూ ప్రజల మన్ననలను పొందాలని చెప్పుతూ ఉద్యోగుల యిబ్బందులను ప్రభుత్వం త్వరలో పరిష్కరించగలదని హామీ యిచ్చారు. గ్రంథాలయాలలో పుస్తకాలు, పత్రికల కొరతగలదన్న విషయాన్ని మంత్రి అంగీకరిస్తూ దానికి ప్రధానకారణం నిధుల కొరతేనని తెలిపారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి కె శ్రీనివాసన్ 1600 రూపాయలను విద్యార్థులకు పనికి వచ్చు గ్రంథాల కొనుగోలుకు మంజూరు చేసారు. మంత్రి వెంట ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల డైరక్టరు శ్రీ జి. మనోహరంరావు, జిల్లా కలెక్టరు శ్రీ వి. కె శ్రీనివాసన్ మొదలగు అధికార ప్రముఖులు ఉన్నారు.

మంత్రికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. వేంకటరామారావు స్వాగతంతెల్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ కొరిమర్ల నాగేశ్వరరావు గ్రంథాలయాల అభివృద్ధికి, గ్రంథాలయోద్యోగుల శ్రేయస్సుకు మంత్రియత్నిస్తున్న శ్రద్ధానక్తులకు, కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

కామారెడ్డి బాలసదనం జిల్లా కలెక్టర్ సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మార్చి 1

జిల్లా కలెక్టర్ శ్రీ బి. కె. పెంటయ్య కామారెడ్డిలోని బాలసదనాన్ని ఆకస్మికంగా సందర్శించారు.

సదనము సూపరింటెండెంటు శ్రీమతి వి. లక్ష్మి అభ్యర్థించి, సదనం చూపించి కార్యక్రమాలను వివరించారు. సదనం బాలికల ఉత్సాహం, కార్యక్రమాలపట్ల కలెక్టరు సంతృప్తిని ఆనందాన్ని వ్యక్తం చేసారు. అంతేకాక పిల్లల కోర్కె పకారం నాగార్జునసాగర్ విహారయాత్ర ఏర్పాటు చేయడానికి కామారెడ్డి గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలములో సదనపు భవన నిర్మాణమునకు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ వాగ్దానం చేసారు.

రూపాయలో దేనికెంత ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 1 (పి.టి.ఐ)

1974-75లో పన్నులద్వారా లభించే ఆదాయం రూపాయలో ఎన్నో వంతు? ఇతర ఆదాయం ఎన్నో వంతు? తరుగు ఎన్నో వంతు?

పన్నులద్వారా వచ్చే ఆదాయం రూపాయకు 49 పైసల మేర ఉన్నది ఇతర ఆదాయం 50 పైసల మేర ఉన్నది. తరుగు ఒక పైస మేర ఉన్నది.

వివరాలు ఈ విధంగా ఉన్నాయి: ఎక్సైజ్ ఆదాయం 26 పైసలు కస్టమ్సు సుంకం 11 పైసలు ఆదాయం పన్ను, కార్పొరేషన్ పన్నులు 10 పైసలు. ఇతర పన్నులు 12 పైసల పైసల మేర ఉంటాయి.

ఇక ఖర్చు విషయానికివస్తే పతి రూపాయకు 29 పైసలు వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తి పంపిణీపై 22 పైసలు రక్షణపై 16 పైసలు రాష్ట్రాలకు ఇవ్వబడినవి, 11 పైసలు వడ్డీల చెల్లింపులకు, 7 పైసలు చట్టరీత్యా రాష్ట్రాలకు చెల్లించవలసిన మొత్తాలకు 6 పైసలు సామాన్య సేవాకార్యక్రమాలకు 9 పైసలు ఇతర పనులకు ఖర్చు అవుతాయి.

మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రుల సిబ్బంది సంఘం కార్యవర్గం

మహబూబ్‌నగర్, మార్చి 1

మహబూబ్‌నగర్ జిల్లా ఆరోగ్యఆస్పత్రి శాఖల సిబ్బంది కార్యవర్గ సభ్యులుగా క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎన్. బాలయ్య (అధ్యక్షుడు) మహమ్మద్ వరీఉద్దీన్ (వర్కింగ్ ప్రెసిడెంట్) పి. ఆర్ కృష్ణసాగర్, జి. యాదయ్య, మహదేవప్ప ఉపాధ్యక్షులు) ఎమ్. ఎ. వరీఫ్ (కార్యదర్శి) వి. భద్రప్ప (అదనపు కార్యదర్శి) మహమ్మద్ జహన్‌పీర్, కె. ఆంజనేయులు, దర్మాచారి (సహాయ కార్యదర్శులు) వి. వి. సదానందశాస్త్రి (కోశాధికారి)

కాలేజీ టీచర్ల సంఘం వార్షిక సమావేశం

హైదరాబాదు, మార్చి 1

ప్రభుత్వ కాలేజీ టీచర్ల సంఘం, ఆంధ్ర తెలంగాణా ప్రాంతం ప్రభుత్వ కాలేజీల గెజిటెడ్ టీచర్ల సంఘం వార్షిక సమావేశానికి విద్యామంత్రి శ్రీ ఎం. వి కృష్ణారావు మార్చి నెల 16వ తేదీన ప్రారంభోత్సవం చేసారు. మహబూబియా ప్రభుత్వ జూనియర్ కాలేజీలోజరిగేయీ సమావేశాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ పాయ్ అధ్యక్షత వహిస్తారు.

'రసమయి' అధ్వర్యంలో దివాకర్లకు సన్మానం

హైదరాబాద్, మార్చి 1

నగరంలోని "రసమయి" సాహిత్య సాంస్కృతిక సంస్థ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా గతనెల 24న డాక్టర్ దివాకర్ల వెంకటావధానిని "రసమయి" గౌరవాధ్యక్షుడు డాక్టర్ సి. నారాయణరెడ్డి సన్మానించారు.

ఆంధ్ర బాలానందం హాలు జరిగిన ఈసభకు పద్మశ్రీ బోయి భీమన్న అధ్యక్షత వహించారు.

సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి సుమతి కౌశల్ సభకు స్వాగతం చెప్పారు.

సంస్థ కార్యదర్శి శ్రీ ఎం. కె. రాము సంస్థ కార్యక్రమాలను వివరిస్తూ తమ వార్షికోత్సవసభలో ఒక కవికి సన్మానం చేయడం ఆనవాయితీగా వస్తున్నదనీ, పారంపర్యోత్సవ సందర్భంగా డాక్టర్ సి. నారాయణరెడ్డినీ, పదమ కాళిదాసోత్సవ సభలో శ్రీ దాశరథినీ సన్మానించామనీ ప్రస్తుతం ఆచార్య దివాకర్లవారిని సన్మానిస్తున్నామనీ అన్నారు.

శ్రీమతి భారతి: డాక్టర్ కూచిభొట్లవారి ప్రభృతులు పసంగించారు.

సభానంతరం శ్రీ ఎం. కె రాము రచించిన "హంసమాత్యం" సంగీత నృత్యనాటికను ప్రదర్శించారు.

తెలంగాణా ప్రభుత్వ కాలేజీ టీచర్ల యూనియన్

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మార్చి 1

తెలంగాణా ప్రభుత్వ కాలేజ టీచర్స్ అసోసియేషన్, నిజామాబాదు జిల్లాశాఖ ఎన్నికలు ఇటీవల జరిగినవి

అధ్యక్షులు: శ్రీ ఎ. మధుసూదనరావు. కార్యదర్శి: శ్రీ యి. బి పాత్. కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు పి వి రమణమూర్తి వి బాబురావు.

4వ పర్యశాల ఆలయం ప్రారంభోత్సవం

భద్రాచలం, మార్చి 1 (పి. టి. ఐ)

ఇక్కడకు సమీపంలోని పరశాల దేవాలయం పునర్నిర్మాణం పూర్తి అయిన రష్యా ఈ నెల 4న ఆ దేవాలయానికి శ్రీమాన్ వెంకటాచార్ అప్పన్న శఠగోప రామానుజ శియర్ స్వామి మహాసంప్రోక్షణ కుంభాభిషేక కార్యక్రమాలతో ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ దేవాలయ పునర్నిర్మాణానికి అయిన ఒకటిన్నర లక్షల ఖర్చులో ఒకలక్ష రూపాయలవరకు ప్రముఖ సినీనటులు శ్రీ ఎన్.టి. రామారావు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమకూర్చారు

ఈ దేవాలయ ప్రారంభోత్సవానికి దాదాపు లక్షమంది హాజరవుతారనిఅంచనా.

ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు గుజరాత్‌లో కల్లోలానికి కారకులు

ఆహారకొరత భూస్వాములు, అక్రమనిల్వదారుల కుట్ర ఫలితమేనని కేంద్రమంత్రి ధార్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 1 (పి.టి.ఐ)

దేశంలో ప్రజాస్వామ్యవ్యవస్థ విచ్ఛిన్నతి కోరుతున్నవారే గుజరాత్‌లో ప్రస్తుత ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నారని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి పి ధార్ నిన్న లోక్‌సభలో చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో శ్రీ ధార్ జోక్యం చేసుకుని ప్రసంగిస్తూ, అక్కడ యువజనులలో ఆగ్రహాన్ని తాను అర్థం చేసుకున్నానని, అయితే ఆ యువజనులు ఎందుకు తప్పుదారి పట్టారో తనకు అర్థం కావడంలేదని అన్నారు. తప్పుదారి పట్టినవారు ఎన్నికైన ప్రజా ప్రతినిధులను రాజీనామా చేయాలని కోరుతున్నారనీ, దుండగులు ఆస్తిపాస్తులను ధ్వంసం చేస్తున్నారని ఆయన అన్నారు.

గుజరాత్‌లో అసలు సమస్య ఆహార ధాన్యాలకొరత అనీ, భూస్వాములు అక్రమ నిల్వదారులు కలసి కొరత పరిస్థితిని సృష్టించారని శ్రీధార్ ఆరోపించారు. వారిని పట్టడంగా ఎదుర్కొనకపోతే, నిరంతరం కొరతలు పుష్కలంగా ఉంటాయనిమంత్రి చెప్పారు.

నిర్దుష్టమైన, సమర్థవంతమైన పంపిణీయం తాంగం లేకుండే ఆకలి బాధనుండి ప్రజలను కాపాడలేమనీ గుజరాత్‌లో మౌలిక సమస్య ఇదేనని ఆయన అన్నారు.

అర్థిక రంగంలో పరిస్థితి క్షీణంగా ఉందని అంగీకరిస్తూ, ప్రస్తుతం చిక్కులను అధిగమించడానికి కావలసిన వనరులన్నిటినీ సమీకరించుకోగల శక్తిస్తోమతలు తమదేనని శ్రీ ధార్ దృఢ విశ్వాసం ప్రకటించారు

అయితే రాజకీయ రంగంలో బాధిత గం ముప్పును గురించి తాను ఆందోళన చెందుతున్నానని, అట్టి సంక్షోభాన్ని అరికట్టడం గురించి శక్తి వహించాలని అధికార పక్ష సభ్యులకు ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నానని, లేకుండే ఏదో ఒక పార్టీకి కాకుండా దేశానికి నష్టం వాటిల్లుతుందని ఆయనచెప్పారు.

విద్యుచ్ఛక్తిశాఖమంత్రికి తెలంగాణా సిబ్బంది మెమొరాండం

హైదరాబాద్, మార్చి 1

విద్యుచ్ఛక్తి బోర్డు తెలంగాణా సిబ్బంది సంఘం ప్రధాన ఏడుగురు సభ్యుల ప్రతినిధివర్గం విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ రాజారామ్‌ను కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ నగరంలోని విద్యుచ్ఛక్తి కార్యాలయాలలో ఆంధ్ర తెలంగాణాకాంతాం సిబ్బందికి ప్రమోషను ఇవ్వడంలో రెండు ఒకటి నిష్పత్తిని పాటించాలనీ, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులకు ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వకుండ చూడాలనీ కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో తెలంగాణా సిబ్బంది సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దశరథరావు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గంగాధర, ఉపాధ్యక్షులైన శ్రీ కె. శ్రీరాములు సయ్యద్ రహమత్‌అలీ, అర్థ నైజింగ్ కార్యదర్శులైన శ్రీ ఎమ్. ఎ. హమీద, శ్రీ బసంత్‌సింగ్ ఉన్నారు.

పట్నూత పరకంలోని ముఖ్యాంశాలను గురించి కూడా వారు మంత్రితో చర్చించారు.

అఖండఖ్యాతి నార్జించిన అంతర్జాతీయ శాస్త్రీయ జ్యోతిష్యము హస్త సాముద్రికము

శ్రీరాజరాజేశ్వరి ఉపాసకులు ప్రఖ్యాత విద్యాధార్య సాముద్రిక శిరోమణి వాస్తు సమాట్ పండిట్ జి.యస్. ప్రజ్ఞానందనాథ్‌గారు ప్రపంచ హైదరాబాదుకు వచ్చియున్నారు సందర్శించండి న్యూ తాజ్ మహల్ లాడ్జింగ్ కోఠి రూమ్ నెం.

ఉదయం 8 గం. నుండి. 1గం వరకు మధ్యాహ్నం: 2 గం. నుండి 8 గం. వరకు

ధర్మలకు వొక్కొక్కప్పుడు, తమ భార్యలు వెచ్చేస్తున్నదీ తెలియదు. ఇంటి ఖర్చులో ఇక్కడ కొంతా, అక్కడ కొంతా, ఏదోవిధంగా తగ్గించడం, ఆ విధంగా పొదుపయిన మొత్తాన్ని నెలనెలా మార్గదర్శి చిట్‌లలో వేసుకోవడం. ఇదీ, వారు చేసుకొనేది. అయితే, మార్గదర్శి చెల్లించే డివిడెండ్ల ఒత్తి, ఖర్చులో పొదుపు మొదటినెల తర్వాత, అంత ఎక్కువ బాధ అనిపించదు. చిట్‌కి చెల్లించవలసి ఉన్న అసలు వాయిదా మొత్తంకన్నా నెలనెలా మీరు ఎంతో కొంత తక్కువే చెల్లిస్తూ ఉంటారు. పొదుపు చేసుకోడానికి ఇదే అన్నింటికన్నా, ఎక్కువ లాభసాటి సౌకర్యం అని మీరు అనుకోవడం లేదామరి? ముఖ్యంగా నెలనెలా పొందే డివిడెండ్లు మినహాయించుకొని నెలవారీ వాయిదాలు చెల్లిస్తూ అవసరమైనప్పుడు, ఒకేసారి పెద్దమొత్తం పొందేభాగ్యం మార్గదర్శి మీకు కలిగిస్తున్నప్పుడు?

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: అబిడ్ సెంటర్, హైద్రాబాద్
బ్రాంచీలు: హైద్రాబాద్, సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ కొరకా

ఇంత డబ్బు ఒకేసారి ఏ దేవత నీ కిచ్చింది?

kiron-mcf-17

50000 రు. 1000 నెలకి 50 నెలలు
20000 రు. 400 నెలకి 50 నెలలు • 5000 రు. 100 నెలకి 50 నెలలు
10000 రు. 200 నెలకి 50 నెలలు • 2500 రు. 100 నెలకి 25 నెలలు
5000 రు. 200 నెలకి 25 నెలలు • 2500 రు. 50 నెలకి 50 నెలలు

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 9

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1956 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1953 and 1st. November, 1964 respectively.

Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 3 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 2nd April, 1974 (15th April, 1974 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

Post at S. No. 1 permanent in the case of Departmental Officers. In the case of others, the appointment will be on contract/tenure basis for a period of five years. Post at S. No. 8 and five posts at S. No. 16 permanent but appointment on temporary basis. Two posts at S. No. 16 temporary but likely to become permanent. Posts at S. Nos. 2, 3, 5, 6, 7, 8, 10, 13, 14, 15, 17, 18, 19, 20 and 21 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 4, 11 and 12 temporary but likely to continue.

One post at S. No. 11, two posts each at S. Nos. 12 and 16 reserved for Scheduled Castes candidates. One post at S. No. 12 reserved for Scheduled Tribes candidates. One post at S. No. 2 and post at S. No. 20 reserved for Scheduled Castes candidates, failing which reserved for Scheduled Tribes candidates. Posts at S. Nos. 15, 19 and 21 reserved for Scheduled Castes candidates, who alone need apply. For post at S. No. 19 only female candidates need apply.

1. One Surveyor General of India, Department of Science & Technology. Pay Rs. 2000—125—2250. (Scale of pay likely to be revised upwards). Age limit 50 years. Qualifications essential (i) Degree in Engineering or Master's degree in Mathematics/Physics/Geography/Geodesy of a recognised university or equivalent. (ii) About 15 years' experience in a senior administrative and managerial position in an engineering organisation or a scientific laboratory. (iii) Research experience in surveying, photo-grammetry or Geodesy or allied subjects with evidence of published research work.

2. Three Superintending Engineers (Civil), Border Roads Development Board, Ministry of Shipping & Transport. Pay Rs. 1300—60—1600—100—1800. Age limit 40 years. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent qualification. (ii) About 12 years' experience as Civil Engineer in Class I and Class II posts or in equivalent posts out of which 5 years should be as Executive Engineer or in posts carrying equivalent responsibilities.

3. One Director (Grade I) (Metallurgy), Small Scale Industries Organisation, Ministry of Industrial Development. Pay Rs. 1100—50—1300—60—1600—100—1800. Age limit 45 years. Qualifications essential (i) Degree in Metallurgy of a recognised university/institution or equivalent. (ii) About ten years' experience in a responsible technical position in a technical organisation or industrial concern of repute in foundry work/heat treatment. (iii) Should be thoroughly familiar with the latest technique of production and use of modern machinery, equipment and tools as applied to metallurgical industry.

4. Two Deputy Directors (Transport), Central Health Transport Organisation, Ministry of Health & Family Planning. Pay Rs. 1100—50—1400. Age limit 45 years. Qualifications essential (i) Degree in Mechanical or Automobile Engineering of a recognised university or equivalent. (ii) About 12 years' experience in a responsible capacity in development and administration of workshops in a transport organisation.

5. Two Senior Scientific Officers, Grade I, Aeronautical Development Establishment, Bangalore, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential: *For 1st post:* (i) At least second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in aerodynamics research/design and development work relating to missiles/drones, external stores and high speed aircraft. *For 2nd post:* (i) At least second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in stability and control analysis of aircraft/missiles, trajectory analysis and computer simulation of aircraft and missiles.

6. Two Senior Scientific Officers, Grade I, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential: *For 1st post:* (i) At least second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in aeronautical research and development in the field of aircraft structures. *For 2nd post:* (i) At least second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About four years' experience in aeronautical research and development in the field of propulsion.

7. Two Senior Scientific Officers, Grade II, Aeronautical Development Establishment, Bangalore, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential: *For 1st post:* (i) At least second class degree in Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in the design and development of airborne external store carriers. *For 2nd post:* (i) At least second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in the design and development of external airborne stores with knowledge of process planning for fabrication of such stores.

8. One Senior Scientific Officer, Grade II, Aeronautical Development Establishment, Bangalore, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class Engineering degree in Metallurgy of a recognised university or equivalent. (ii) About two years' experience in selection analysis and testing of airborne stores.

9. One Director, Central Institute of Fisheries Education, Bombay, Ministry of Agriculture, Department of Agriculture. Pay Rs. 1300—60—1600. Age limit 50 years. Qualifications essential (i) Master's degree in one of the subjects, namely, Zoology, Chemistry, Physics, Economics, Statistics, or Mathematics with Statistics, Oceanography or Commerce, or a degree or equivalent qualification in Naval Architecture or Mechanical Engineering of a recognised university. (ii) At least ten years' experience in research or development in the field of fisheries. (iii) Experience in administration and organisation of scientific institutions.

10. One Deputy Director (Development), Ministry of Agriculture (Department of Agriculture). Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) M.Sc. degree in Botany or Agricultural Botany or Agriculture with specialisation in Agronomy/Plant Breeding and Genetics of a recognised university or equivalent. (ii) About five years' experience of development/planning work with particular reference to cotton crop.

**11. Six

వేలం ప్రకటన

నెం. ఎ5/74

1-4-1974 నుండి 31-3-1975 తేదీ కంటకు ఒక సంవత్సరం గడువుకు హైదరాబాదు ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో గల సెకిలి స్టాండును 7-3-1974వ తేదీ ఉదయం 11.00 గంటలకు హాస్పిటల్ ఆవరణలో బహిరంగ వేలంలో లీజు కివ్వబడును.

అత్యధికంగల పాటదారు రు 500/-లను ఇమరోధనల యాభయిలు మా తమే దరావతు పెట్టాలి. జనరల్ హాస్పిటల్ హైదరాబాదులో సూపరింటెండెంట్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాదు పేరు దీనుగ తీర్చిన డిమాండ్ డ్రాఫ్ట్‌లను వేలంలో లీజు తీసుకోవాలి.

డి డిపాజిట్ అండ్ వేలం ఫీ ఇంటర్ II

డిపాజిట్ రాట్ బ్రాంచి ఇంటర్ సి ఎస్టేట్‌మెంటు

డిపాజిట్ అండ్ ఆర్డినరీ అప్ సెకిలి స్టాండ్

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాదు

వేలం పాటదారు వేలం బాయం జేయబడును ఎటి కారణం చూపకుండా ఏ పాటనైనా పాటదారుకు ఇవ్వకుండా తిరస్కరించుటకు సూపరింటెండెంట్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు హక్కు గలదు. గెలుపొందిన పాటదారు పాట పైకంలో సగంను వేలం తేదీనుండి వారం లోగా చెల్లించాలి మరియు సంవత్సరం మధ్యకాలం టాక్సును నమ్మకంగా చేయునట్లు ఎగ్రిమెంట్‌ను అమలు జరుపవలెను పుంటుంది. పై తెల్పిన గడువులో పాట పైకాన్ని చెల్లించుట మరియు ఎగ్రిమెంటును అమలు జరుపని పక్షంలో ధరావతు పైకం స్వాధీనం చేసుకోబడును మరియు సూపరింటెండెంట్ తన విచక్షణను సారం తదుపరి పాట్ను పాటదారును కాంట్రాక్టులో పనిచేయుటకు పిలువ వచ్చును లేదా తిరిగి వేలం చేయవచ్చును

కాంట్రాక్టు ఇతర షరతులు మరియు నిబంధనలను ఈ కార్యాలయమునుండి పనిదినము ఏ రోజైనా కార్యాలయపు వేళల్లో పొందవచ్చును

డాక్టర్ ఎస్ వెంకట్‌రావు
ఐ/సి సూపరింటెండెంట్
ఉస్మానియా జనరల్ హాస్పిటల్
హైదరాబాద్- ఆం. ప్ర

(DIPR & T-1382)

పూర్తియౌవనం పొందండి

అశ్వత్థాటుడు ఆయుర్వేద పరిశోధకుడు ఇతడు ఇతర వివిధ వ్యాధులతో బాధపడుచున్న వేలమందికి తమ జీవితాన్ని తిరిగి పొందడానికి సహాయపడినారు. పక్షవాతం, నరాల బలహీనత, సంధివాతం, మధుమేహం, ఉబ్బసం, పక్షవాతం, మతిమరుపు, నపుంసకత్వం, వీర్యకణాల లోపం, మూత్రపిండాల వ్యాధులు, మలబద్ధకం, మొదలగు వ్యాధులకు ఆరోగ్యాన్ని పొందండి. అర్హులకు కేసుల వివరంలో 12 గంటల సమయం దాటును వేళలు ఉ 9-00 నుండి రా తి 9-00

రాజా డిస్పెన్సరీ
సికింద్రాబాద్ కాచిగూడ పబ్లిక్ లాకిన్ వద్ద
హైదరాబాద్-27 ఫోన్ నెం 519.

(Khan & Sons)

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆటపోటీలు

సేట్ జేడ్.జి స్కూల్, హైదరాబాదు

(ఆర్.సి నెం 1434/74-ఎన్.డి.సి యు)—II తేది: 22-2-1974

ప్రకటన

1974 సీజనుకు దిగువ యూనిట్ టుకికి అకులు సం పరింపులద్వారా 1-3-1974వ తేది ఉ కారం 11 00 గంటలకు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సేట్ జేడ్.జి స్కూల్ హైదరాబాదు కార్యాలయములో అమ్మబడునని ఇందుమూలముగా ప్రకటించడమైనది

యూనిట్ నం 11 నుండి 17
(ఎదు యూనిట్లు)

ఆంధ్ర ప్రదేశ్ చిన్నతరహా అటవీ ఉత్పత్తుల (కమర్షియలైజేషన్) చట్టం 1971 దిగువ రిజిస్టరైన అటవీ వ్యవసాయదారులు పై తెల్పిన తేది, సమయంలో కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కార్యాలయము సేట్ జేడ్.జి స్కూల్, హైదరాబాదు-500004లో హాజరు కావలసినదిగా కోరడమైనది.

సం/—
(కె వి. ఎస్. బాబు)
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్
సేట్ జేడ్.జి స్కూల్,
హైదరాబాదు

హైదరాబాదు
22-2-1974

(DIPR & T-1388)

సమతా రచయితల సంఘ సమావేశం

సికింద్రాబాద్, మార్చి 1

సమతా రచయితల సంఘం (సరసం) సర్వసభ్య సమావేశము ఏ ఆదివారం 24వ తారీఖున సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని ఆప్ లా మాడల్ స్కూల్‌లో శ్రీ మహీధర్ అధ్యక్షతన జరిగింది.

"సరసం" ప్రధానకార్యదర్శి శ్రీ యం. బాబూరావు సమర్పించిన నివేదికలో గతసంవత్సరము పదిమంది రచయితలతో స్థాపింపబడిన ఈ సంఘములో ఇప్పుడు సుమారు 40 మంది రచయితలు సభ్యులుగా ఉన్నారని తెల్పారు. "సరసం" కార్యక్రమములను గురించి వివరిస్తూ ప్రతి ఆదివారము "పస్తుత పరిస్థితులు" అన్న అంశముపై చర్చ జరుగుతున్నదని ప్రతి నెల సమీక్షా సాహిత్య ఉపన్యాసములు ప్రతి మూడు మాసములకు ఒకసారి సంగీత సభలను ఏర్పాటు చేస్తున్నామని తెల్పారు

తరువాత ఎన్నికలు జరిగినవి శ్రీ మహీధర్ అధ్యక్షుడు శ్రీ సి. వి. సుబ్రహ్మణ్యము కార్యదర్శులు శ్రీ యం. బాబూరావు పరాన్ కార్యదర్శి, శ్రీ యం. లక్ష్మీనారాయణ సహాయ కార్యదర్శి, శ్రీ సి చంద్రపాల్ కోశాధిపతి

కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. యస్ పెంటయ్య యం ఏ. సుబాన్ విన్ సర్వా జోసెఫ్, పి జి సూరి, రామనరసింహా యస్. శ్రీనివాసాచారి ఆర్. శేషవరావు యం. దయానంద్ శ్రీమతి సులోచనా బాబూరావు, మరియు పి మారి మంతాత్

శ్రీ దయానంద్ వందన సమర్పణతో సాయి సభ ముగిసినది.

కంటోన్‌మెంటు బోర్డు సిబ్బంది వాకౌట్

సికింద్రాబాద్, మార్చి 1

సికింద్రాబాదు కంటోన్‌మెంటు కార్యాలయ సిబ్బంది నిన్న మధ్యాహ్నం బోర్డు మీటింగ్ జరుగుతున్న సమయంలో తమ కార్యాలయం నుండి వాకౌట్ చేశారు.

కంటోన్‌మెంటుబోర్డు సభ్యులుగాకొత్తగా ఎన్నికైనవారు కొందరు తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని బహిరంగ సభల్లో తమను నిందిస్తున్నారనీ వారు బోర్డు అధ్యక్షుడు బి గి డ యర్ బాలచంద్రన్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ వివరాన్ని పరిశీలిస్తానని శ్రీ బాలచంద్రన్ వారికి హామీ ఇచ్చారు.

మార్క్సిస్టుపార్టి రాజకీయ పాఠశాల

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మార్చి 1

కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటయిన నిజామాబాదు జిల్లా మార్క్సిస్టు పార్టీ రాజకీయ పాఠశాలకు ప్రముఖ మార్క్సిస్టు నాయకుడు శ్రీ నంగూరి ప్రసాదరావు పారంభోత్సవం చేశారు రాష్ట్రమార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పోటూరి హనుమంతరావు కూడా ఈ పాఠశాలలో బోధించనున్నారని తెలిసింది.

దిగ్గోగార్షియా దీవిలో సైనికస్థావరం ఏర్పాటు ముఖ్యావసరమట

అమెరికా ప్రధాన సేనాని అడ్మిరల్ మూరర్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 1 (రాయిటర్)

సూయజ్ కాలువను తెరిచి తెరచినపుడు సోవియట్ యూనియన్‌కు ఏమైనా ప్రయోజనాలు సిద్ధిస్తే ఆ ప్రభావాన్ని ఎదుర్కొనవలసిన అవసరం హిందూమహాసముద్రంలోని దిగ్గోగార్షియా దీవిలో అమెరికన్ నౌకాదళ స్థావరాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అమెరికా యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు అడ్మిరల్ థామస్ మూరర్ పార్లమెంటు ఉపసంఘంలో సాక్ష్యమిచ్చారు.

సూయజ్ కాలువలో నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం కావడంతో సోవియట్ యూనియన్ నలసముద్రంనుండి నౌకా బలాలను హిందూమహాసముద్రంలోకి తరలించే సౌలభ్యం కలిగి ఉంటుందనిఅడ్మిరల్ మూరర్ పత్రికలకు సభ రక్షణ విషయాల ఉపసంఘం ఎదుట ఇచ్చిన వాఙ్మూలంలో చెప్పారు.

1967 సంవత్సరంలో అరబ్ దేశాలకూ ఇజ్రాయిలుకూ మధ్య యుద్ధం చెలరేగడంతో మూసివేసిన సూయజ్ కాలువను తెరవాలని ఇజ్రాయిలు సంకల్పిస్తున్నది.

పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులు పెంచడానికి ప్రభుత్వ పథకం

న్యూఢిల్లి, మార్చి 1 (పి.టి.ఐ)

పర్షియన్ సింధుశాఖ దేశాలతోసహా పశ్చిమ ఆసియాదేశాలకు భారత దేశపు ఎగుమతులను పెంచడానికి పరుత్వంతగు ఎత్తుగడలను రూపొందించు తున్నదని వాణిజ్యశాఖ ఉపమంత్రి ఎస్ ఆర్ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం తొమ్మిది అంశాలతోకూడుకున్న కార్యక్రమాన్ని సిద్ధం చేస్తున్నదనీ. విద్యుత్ పంపిణీదారవంటి సరకులకు సంబంధించి ప్రత్యేక కోటాలను నిర్ణయిస్తుందని, ఈ దేశాలలో భారతీయ ఎగుమతి కార్యాలయాలను ఏర్పాటు చేస్తుందని, బ్యాంకింగ్ కార్యకలాపాలను విస్తృతం చేస్తుందని, భారతీయ వాణిజ్య సంస్థలను పటిష్టం చేస్తుందని వివరించారు.

చేతనా సాహితి ప్రథమ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, మార్చి 1

స్థానిక చేతనాసాహితి ప్రథమ వార్షిక సమావేశం టౌన్‌హాలులో ఆదివారంనాడు జరిగింది. విప్లవ రచయితలు జ్వాలాముఖి, నిఖిలేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు యువయువగాలుగా పాలకవర్గ వారికి సమాజంలో బాకాలూదదానికే సాహిత్యాన్ని కళలను ఉపయోగించుకున్నారని విప్లవ రచయితలు ఈ సభలో అన్నారు

లంబాడా తండాలోని 80 గుడిసెలు దగ్ధం

నిజామాబాదు, మార్చి 1

ఎల్లారెడ్డి తాలూకా సదాశివ్ లంబాడీ తండాలోని సుమారు 80 గుడిసెలు. కిటు అగ్నిప్రమాదంలో దగ్ధమయినవి అని కొందరు లంబాడీలు సమాచారమిచ్చినట్లు పోలీసు ఇంచార్జ్ సేవా సంఘ నాయకుడు శ్రీ టి మానాయక్ ఒకప్రకటనలో విలేకరులకు తెలిపారు

ఆర్యసమాజ్ నాగర్‌కర్నూల్ శాఖ

నాగర్‌కర్నూల్, మార్చి 1

ఆర్యసమాజ్ నాగర్‌కర్నూల్ శాఖ సమావేశం ఇటీవల శ్రీ హరిశ్చంద్రరాములు ఏ అధ్యక్షతన జరిగింది.

శ్రీ చిన్నయ్య శ్రీ వి కె ఆర్యసమాజ్ ఉద్యమములను వివరించి ఉపన్యసించారు నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

ప్రధాన శ్రీ డి. సీతారామారావు, ఉపప్రధాన శ్రీ యం. రామప్పయ్యగారు, ప్రధాన మంత్రి శ్రీ జి. వెంకటగోపాలరెడ్డి మంత్రి శ్రీ ఎం వి అర్. గోపాల్, కోశాధికారి శ్రీ హరిశ్చంద్రరాములు సభ్యులు: శ్రీయుతులు కె గోపాలకృష్ణ, వి. పరమాత్మస్వామి. బలాసాని స్వామి రామకృష్ణశర్మ, సత్యదేవ్ ఆర్య. డి. కిరణ్ కుమార్.

WE SPECIALISE IN
suitings and shirtings
EXCLUSIVELY FOR GENTS
A.S.ABDUL KADER SONS
TEXTILES & DEPARTMENTAL STORES
M.G.ROAD, SECUNDERABAD
PHONE:72381-GRAMS: "MANCLOTHER"
K.&S.

బహిష్కరణ ఉత్తర్వులు రద్దు చేయకుంటే తీవ్ర పరిణామాలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విద్యార్థుల మెమొరాండం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు సుమారు నాలుగు వందల మంది నేడు ఉరేగింపుగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక మెమొరాండం సమర్పించారు ఇటీవల యూనివర్సిటీనుండిబహిష్కరించిన 10 మంది విద్యార్థులపై ఆ బహిష్కరణ ఉత్తర్వులను ఉపసంహరించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

గత డిసెంబరు నెలలో రెండు వరాల విద్యార్థులమధ్య కొట్లాటలో ఒక విద్యార్థిని కత్తితో పొడిచి గాయపరచిన సందర్భంగా అందుకు సంబంధించిన 10 మంది విద్యార్థులను యూనివర్సిటీ నుండి బహిష్కరిస్తూ అధికారులు ఉత్తర్వు చేశారు.

మార్చి 10లోగా బహిష్కరణ ఉత్తర్వులను యూనివర్సిటీ అధికారులుఉపసంహరించుకోవాలనీ, అలా జరగని పక్షంలో విద్యార్థులు అందుకు తగు చర్యలు తీసుకుంటారనీ వారు విజ్ఞాపన పత్రంలో హెచ్చరించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్: శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ

1-3-1974

తెల్ల జొన్నలు	180-00	185-00
దప్పి "	114-00	118-00
పసుపు	260-00	870-00
కందులు	170-00	175-00
ఎర్ర కందులు దిన్నవి	150-00	155-00
పెసలు	155-00	170-00
మినుములు	180-00	185-00
శనగలు	218-00	228-00
ఉలవలు	96-00	100-00
తెల్లమ	115-00	147-00
నల్లమ	104-00	105-00
తదలు	100-00	105-00
మొక్కజొన్నలు	110-00	112-00
మిర్చి	830-00	450-00
చింతపండు	825-00	490-00
ఎల్లిగడ్డ	200-00	300-00
ఉల్లిగడ్డ	50-00	55-00
తునుములు	175-00	187-00
నువ్వులు	880-00	450-00
ఆముదాలు	225-00	228-00
పెద్ద కందిపప్పు	285-00	240-00
చిన్న కందిపప్పు	225-00	280-00
మినప పప్పు	250-00	264-00
పెసర పప్పు	245-00	255-00
శనగ పప్పు	270-00	275-00
సిరిశనగ పప్పు	215-00	220-00
దనియాలు	250-00	300-00
లాతికాయ	200-00	250-00

"బర్కిలీ మృదుపైనదగుట వల్ల మంచి యుక్తమైనది"

మద్రాసులో ఒక ఖ్యాతి వహించిన ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ యొక్క ఇండస్ట్రియల్ ఇంజనీరు మరియు మానేజింగ్ డైరెక్టరుగా ఉంటున్న మిస్టర్ ఎస్. వి. కె. మూర్తిగారు అంటారు.

"అవును, నేను ఎల్లప్పుడూ బర్కిలీనే కోరితిని, కారణం అది రుచికి బాగుండి తక్కువ ఘాటైనది" అంటారు ఘనులైన మద్రాసులో ఇండస్ట్రియల్, ఇంజనీరగు మిస్టర్ ఎస్ వి. కె. మూర్తి.

ఏకి తెచ్చిన వర్జీనియా పొగాకులు మరియు వాటి ఉత్కృష్ట మిశ్రితము బర్కిలికి సాటిలేని మృదువుగా మరియు రుచి పొందింప చేయును. అత్యంత తృప్తికరమైనదని లక్షలాది ప్రజలు గ్రహిస్తారు మృదువైన ఘాటుతో చుండంలు చేయండి. బర్కిలీపైపే మళ్ళండి.





బర్కిలీ
కమ్మని రుచి ధారాళమైన పొగ
కారణం అది మృదువైన ఘాటు కలది
(ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

BKMC-1/73 TEL

పురుషులకు ఒక ఆహ్వానం!
మీతోబాటు మీ ఆడవారినికూడా తీసుకురండి.
అంతర్జాతీయ మహిళలరోజు
మార్చి 4, 5 తారీఖులలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగును.
కేంద్ర టూరిజం మంత్రి
డాక్టర్ సరోజినీ మహిషి
పారంభోత్సవం చేస్తారు.
రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి లక్ష్మీదేవి
అధ్యక్షత వహిస్తారు.
ప్రముఖ నాట్యతార రాగిణి వేలాకు పారంభోత్సవం చేస్తారు. శ్రీమతి దేవకి రాజమల్లు హెల్త్ క్యాంపు పారంభిస్తారు.
మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలు చర్చించడం జరుగుతుంది
4-3-74న: రాగిణి, రాజసులోచన, జెబిమృదులాజి. గాయకీల నృత్య ప్రదర్శన జరుగును
రేట్లు: రు. 10, 5, 3
టికెట్లు దొరుకుచోటు: తాజ్‌మహల్ హోటల్ * ఆనంద్ శ్యామ్‌రావ్ హోటల్ * హోటల్ స్వరాజ్య * గోల్డన్ గేట్ సెంటర్, అరుణ్ గేట్‌సెంటర్, ఎ ఎల్. డి సోనా కలియదార్ స్టోర్స్, సికింద్రాబాద్
అందరు విచ్చేయండి! తప్పక విచ్చేయండి.
— ఆహ్వాన సంఘం — (ఆర్-5887)

ప్రస్తుత యువతరం
'హుందాతనం'
వారు ఎన్నుకొనే దుస్తులపై
ఆధారపడి వుంటుంది!
మీరు ఎన్నుకొనే ప్రముఖ మిల్లుల
సూటింగులు-షర్టింగులు
పెక్కు రకాలలో గలవు!
పర్ కాప్ బ్రదర్స్
బాటా షోరూమ్ ఎదుట
ఆబిడ్ రోడ్, హైదరాబాద్
ఫోను; 87628
(BREEZE)

గొప్ప తగ్గింపు అమ్మకము

		మీటరు ఒకటికి		మీటరు ఒకటికి
బెంగాల్ 100%	బెరీన్ సూటింగ్	రు. 90-00	తగ్గింపు తదుపరి	రు. 68-00
టెరికాట్	"	రు. 70-00	"	రు. 54-00
టర్లిన్ డజైను	"	రు 58-00	"	రు. 44-00
టెరికాట్ "	"	రు 52-00	"	రు. 40-00
టెరికాట్ "	"	రు 52-50	"	రు. 44-00
టెరికాట్ సాదా	"	రు 40-00	"	రు. 32-00

మా రిటైల్ షోరూమ్‌కు విచ్చేయండి!
ఓరియంటల్ సిల్క్ మిల్స్
ఐపిరీబాగ్, గాంధీమెడికల్ కాలేజి ఎదుట, హైదరాబాద్. ఫోను: 34828
(H.A.)

ఆకాశవాణి

ఆదివారం 3-3-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6.00 వందే మాతరం 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి కీర్తనలు 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి.పంట 7.04 కార్యక్రమ వివరణ 7-15 అమృతవాణి 7.30 సుతిమాల 7.40 పాంతీయవార్తలు 7-45 చిత్రసీమ 8.20 లలిత సంగీతం 8.30 పుందాతనగన్నాథరావు: వీణ 9.30 నగరవాణి 9-45 లలిత సంగీతం 10.00 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ 12-40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 రంగవల్లి 1.55 జాతీయరణ సూచన 2-10 బాలవినోదం 3.04 విరామ సంగీతం 3.05 సంక్షిప్త శబ్ద చిత్రం 4.05 ప్రసారసమాప్తి.

ప్రసారము 3

సా 5.30 నిఖిల్ జెనర్తి: సితార్ 5.55 సుఖసంసారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6.25 ప్రాంతీయ ప్రకటనలు 6.30 గ్రామసీమలు 6.55 సేద్య సమాచారం 7.00 మాటామంతి 7.15 ఇలా వాణి 7.45 ఈ మానవుడొట 7-50 చిత్రసీమ 8.00 టి మధురమీనాక్షి తల్లిదన్ 8.20 వికాస తరంగిణి 8-45 లలిత సంగీతం 9.15 లయవిన్యాసం 9.30 జానపద గేయాలు 9.45 టి మధురమీనాక్షితల్లిదన్ 10.15 చిత్రసీమ 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 6.30 వందేమాతరం, మంగళధ్వని. 6.40 తుళ్ళరిలాల తేరేనాం యువవాణి 7.02 కార్యక్రమావళి 7.05 కర్ణాటక సంగీతం 7-30 చిత్రసీమ 7.50 విసు పిఠలు 8.10 పల్లెగానం 8.20 నాటిక 9.00 గీత మంజరి, బతాలీ 9-30 బచ్చాలకేలియ 10.02 కుమార్ గంధర్వ 11.00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 1.45 వాద్య సంగీతం 2.00 పల్లెగానం 2.20 స్కూల్ (ఉర్దూ) 2.30 బహినోసకేలియ 3.02 ప్రసారసమాప్తి.

ప్రసారము 3

సా యువవాణి 6.30 హిందూస్తానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-10 ఇందధనస్సు 6.30 ఉర్దూ కదంబకార్యక్రమము 7-02 కార్యక్రమావళి 7.05 జానపద గీతాలు 7.20 పాశ్చాత్యసంగీతం 7.50 పల్లెగానం 8.02 కార్యక్రమ విశేషాలు 8-05 సంగ 8.35 సుగంధసంగీత: 9-00 వాద్యప్రవిద్య 9.30 వైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A. for the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor and Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry

ఇప్పుడు! యునైటెడ్ బ్యాంక్ మీ డిపాజిట్లను సుమారు



మూడింతలు చేయును

మీ డబ్బును యూనైటెడ్ బ్యాంక్ డిపాజిట్ సర్టిఫికెట్ స్కీమ్‌లో ఉంచినచో.
మీరు ఈ పథకంలో రు. 5000 జమ చేస్తే 15 సంవత్సరాలలో మీ డబ్బు మూడింతలుగా రూపాయలు రు. 15,000 అగును. మీరుంచిన డబ్బుకి ఇది సమృద్ధిగల ఫలము. ఈ పథకంలో జమలు కనిష్ఠం రు. 100 లాగాయతు పైన ఎంత మొత్తమైనా ఉంచవచ్చును.

ప్రజలకు తాము లాభదాయకంగా సహాయపడేలా ప్రజలకు సహాయము చేయుచున్నాము

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్

UCOC 29 TEL